పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనకు
శ్రీవిజయరైస్ కంపెనీ
గవర్నరుపేట విజయవాడ-2

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

గురువారం 11-8-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

N.K. SUBBIAH SETTY & SONS
KOKILA BUILDING BANGALORE-2

కేంద్ర మంత్రివర్గంలో కృష్ణమీనన్ భవిష్యత్తుపై తుదినిర్ణయం ప్రధానిదే

రక్షణశాఖ వ్యవహారాలపై పార్టీ కార్యవర్గంలో గంటన్నర చర్చ



మీనన్ చాలా సార్లు రాజీనామా ఇవ్వడానికి సిద్ధపడినట్లు నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 7:

శ్రీ వి. కె. కృష్ణమీనన్ కేంద్ర మంత్రివర్గంలో పుంటారా, వుండరా అన్నది ఇక ఇప్పుడు ప్రధానిపై ఆధారపడి వున్నదని నేడు పార్లమెంటు కాంగ్రెస్‌పక్ష కార్యవర్గ సమావేశానంతరం పార్టీ ప్రతినిధి ఒకరు తెల్పారు.

గంటన్నర సేపు జరిగిన ఈ సమావేశంలో ప్రధాని, శ్రీ మీనన్‌ని మంత్రివర్గంలో వుండనివ్వరాదనీ, వుంచితీరాలనీకూడా పార్టీ సభ్యులు చాలామంది తమకు వ్రాసినట్లు చెప్పారట.

శ్రీ మీనన్ రాజీనామా ఇచ్చేందుకు అనేకసార్లు సంసిద్ధతి తెల్పారనీ, మొన్న ఆగస్టు బరు 30 వ మన్నీ ఆయన ఒక ఉత్తరం (శ్రావణి ప్రధాని చెప్పారట (అక్షరం గోజానే ఈ కార్యవర్గం సమావేశమైనప్పుడు కూడా శ్రీ మీనన్ విషయం చర్చించబడిన సంగతి తెలిసిందే).

విమర్శిత శ్రీ నెహ్రూ ఆ ఉత్తరపు 30 వ శ్రీ మీనన్ వ్రాసిన లేఖను చదివి వినిపించారట. అది ఇట్లా వుంది:

"చైనా మనదేశంపై నిర్దాక్షిణ్యంగా జరిపిన దండయాత్రవల్ల ఏర్పడిన పరిస్థితిలో రక్షణశాఖను మీరు తీసుకోవటం ఉచితమను అనుకోనూ కూడాను. ఇందులకు మీపై నేను భారం వేయకుండాను నాకు తోచినట్లు దండయాత్ర వచ్చిన వెంటనే తిరిగి నేనే దేశానికూ, మాతృభూమి సమగ్రతా గౌరవాలను కాపాడేందుకూ మన ప్రజలు ప్రదర్శిస్తున్న కృతనిశ్చయం మీ శక్తి సామర్థ్యాలను ఇనుమడింపజేయగలదని నా నమ్మిక. ఈ కృతనిశ్చయం తిరగకుండా ఫలవంతమై పరకూ వుండేటట్లు చేయటం మీవల్లనిస్తే మరొకవల్ల కాదు.

ఈ నా భావాలను నేను కొద్ది రోజులు లేదా కొన్ని వారాలక్రితమూ, ఈ సంక్షోభంలో ఇంకా పూర్వము కూడా మీకు వెల్లడించి వున్నాను.

మీరిరాఖను తీసుకోవటంలో ఆలస్యం తగదని నా అభిప్రాయం. మీరు ఎవిధంగా నిర్ణయిస్తే ఆ ప్రకారం మన కర్తవ్య నిర్వహణలో, మీకు తోడ్పడగలనని ఇదివరకే తెలిపి వున్నాను. నాకు ఉన్నటువంటి కొన్ని సామర్థ్యాలు సర్వమూ ఎప్పటివలెనే ఇప్పుడుకూడా సంపూర్ణంగా, ఎట్టి ఆటంకాలకు లేకుండా మీ ఆధీనంలో వుండగలవని నేను మరి చెప్పనక్కర లేదని భావిస్తాను.

ప్రధానమంత్రితో దర్శన అనంతరం సభ్యులు చాలా సేపటిదాకా వ్యవహారం లాగనీ పార్టీ ప్రతినిధి అన్నారు. అంతకుముందే అయితేమో వివరించ లేదు.

సెంట్రల్ హాలు మీద సభ్యులలో 30 మంది కూడుకున్నారు. వారిలో కొందరు కేంద్రమంత్రులున్నారు. మహావీర్ త్యాగి, ఎన్. శ్రీధరన్ పిళ్లై మొదలైన వారు ఎక్కువ మాట్లాడినవారిలో వున్నారు.

కార్యవర్గం అనంతర పరిస్థితి గురించి చర్చించి, చైనా ముప్పును ఎదుర్కొనేందుకు జవాన్ని పాదచ సంపదనూ పూర్తిగా పటిష్టపరచేందుకు సర్వ ప్రయత్నాలూ చేయాలని అభిప్రాయపడిందనీ, ఈ విషయంలో జాతీయ అభివృద్ధి మండలి వహించిన పాత్రనిని ఈ కార్యవర్గం బలపరించిందనీ ప్రతినిధి చెప్పారు.

దేశం అంతటా ప్రజలు చూపుతున్న అద్భుత ఉత్సాహాన్ని కార్యవర్గం ప్రశంసించింది. త్యాగసాహసాలు ప్రదర్శిస్తున్న సాయుధ బలగాలకు జోహారులర్పించింది.

ఈ సమావేశంలో రక్షణనిధికి ఈ దినము విరాళాలు ప్రకటించబడినాయి. శ్రీ కె. కామరాజు రు 5000, శ్రీ కె.వి. రెడ్డి రు 2025, శ్రీ జగన్నాథరావు ఆవాంతరపిత్తి వున్నంతికాలం జీతంలో 10 శాతం.

యుద్ధనిధికి రాజస్థాన్ గవర్నర్ శ్రమదానం

జైపూర్, నవంబరు 5: జైపూర్‌లోని రాజభవనం వెనక ఆవరణ స్థలమంతటిలో పంట పండిస్తారట. గవర్నర్ డా సంపూర్ణానంద, వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది శ్రమదానంతో పంటపండించి, దానిని అమ్మి వచ్చే ఫలసాయాన్ని దేశరక్షణ నిధికి సమర్పిస్తారు.

పాక్ పార్లమెంటు అవసర సమావేశం

భారత్-చైనా సంఘర్షణను చర్చించేందుకు

రావల్పిండి, నవంబర్ 6: చైనా భారత్ మధ్య [illegible] గురించి [illegible] పరిస్థితి [illegible] చర్చించేందుకు [illegible] ఈ నెల 10 వ తేదీన [illegible] సమావేశం కావటానికి ఇది మరలా నిర్ణయించారు. కాని ఇప్పుడు షెడ్యూల్ సమావేశాన్ని ఒకటి రెండు రోజులు పొడిగించవచ్చును.

హైదరాబాద్, నవంబర్ 6: వైజాగ్ ఇవాళ రాజభవన్‌లో గవర్నరు శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్ సమావేశమై కలుసుకున్నారు.

ఉదయం శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్ శ్రీల అస్వస్థత పంచేసి కార్యకర్తలపంథం గారవ కార్యదర్శిని, మరో ముగ్గురిని కలుసుకున్నారు.

టిబెట్, నేపాల్ సరిహద్దులలో ఉత్తరప్రదేశ్ అప్రమత్తత

బారాహోతీ వద్ద బందోబస్తు: సరిహద్దులో నేపాల్ సైన్యాన్ని పెడ్తున్నట్లు వార్త

లక్నో, నవంబరు 7: చైనా దండయాత్ర మూలంగాను, నేపాల్‌తో సంబంధాలు చెడిపోవడంవల్లను, ఉత్తర ప్రదేశ్ అటు టిబెట్టులో వున్న 200 మైళ్ళ సరిహద్దుకు, ఇటు నేపాల్‌తో వున్న 300 మైళ్ళ సరిహద్దులను జాగ్రత్తగా రక్షించుకోవలసిన క్లిష్టస్థితిలో పడిపోయింది.

బారాహోతి అనే ప్రాంతం ఉత్తర ప్రదేశ్ టిబెటు సరిహద్దులో వుంది. 1954 నుంచి చైనావాళ్ళు ఇది తమకు చెందాలంటున్నారు. 1958 లో అక్కడ శిబిరాలనుగూడా నెలకొల్పారు. అందువల్ల చైనా ఇప్పుడు ఇక్కడ మూడవ రంగాన్ని ప్రారంభించేస్తుందా అన్న అనుమానం కలుగుతోంది. ప్రభుత్వం ఇక్కడ 1958 నుంచీ రామ్ఝా పాయుధ బలాలను, పోలీసులబలాన్ని కాపలా పెట్టి రాత్రింబగళ్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నది.

ఈ ప్రాంతంలో ఎప్పుడుఏమి జరుగుతుందో తెలియకుండావుంది. అధికారులు ఏమి మాట్లాడ్డంలేదు. కాని పరిస్థితి ఇక్కడ ఎప్పుడైనా విషమించవచ్చు నని ఉద్దేశింతో, ఎంతో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

ఇప్పుడు ఇక్కడకు బలాలనుపంపి రక్షణ ఏర్పాట్లను బలపరుస్తున్నారు. యూ పి. ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద ఆ ప్రాంతంఅంతా పర్యటించి వచ్చారు. ఆ తరువాతనుంచి రక్షణ తాలూకు బందోబస్తు అధికం చేయబడింది. ప్రజల కదలికలకు ఆంక్షలుగూడా పెరిగింది.

ఇప్పుడు ఇక్కడ స్థానిక సైనిక దళాన్ని తగ్గుముఖం చేస్తున్నారు. ముఖ్యంగా ఘూర్ఖాలీలను ఇందులోనికి తీసుకుంటున్నారు. వీరు యుద్ధాలలో శౌర్యశాలురు.

ఇక్కడ టిబెటు పరిసరాలు దుర్భేద్యమైనవి. దాదాపు 18 కనుమలు సముద్ర మట్టానికి 18 వేలు, 18 వేలు అడుగుల ఎత్తున వున్నాయి. ఇవిగాక తెలియని కనుమలు గూడా ఎన్నో వుండవచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు. సంవత్సరంలో ఏకొద్ది నెలలో తప్ప, తక్కిన అంతకాలం ఈ ప్రాంతం మంచుతో కప్పబడి వుంటుంది.

అప్పుడే ఇక్కడకు శీతాకాలం వచ్చేసింది. అందువల్ల అక్కడి ప్రజలు క్రిందికి దిగుతున్నారు.

నేపాల్‌తో విభేదాలు

నేపాల్ సరిహద్దులో వున్న జిల్లాల నుంచి వస్తున్న వార్తలగూడా కొంతవరకు ఆందోళన కలిగిస్తున్నాయి. బస్తీ, లఖింపూర్, ఖేరీ, గోండా, బహ్రాచ్, గోరఖ్‌పూర్, తరాయీ ప్రాంతాలలో పరిస్థితులు అధ్వాన్నంగా వున్నట్లు యు. కె. లోని ప్రతిపక్షాలవారు పేర్కొంటున్నారు. వీరు పేర్కొన్నదాన్ని బట్టి ఈ జిల్లాల సరిహద్దులో నేపాలీలు కందకాలు త్రవ్వుతున్నారనీ, సరిహద్దు పంథాలను తొలగించి వేస్తున్నారనీ, విమానాశ్రయాలను నిర్మిస్తున్నారనీ, భారతి భూభాగంలోని స్థానికులను బాధపెడుతున్నారనీ తెలుస్తున్నది.

అంతేగాక నేపాల్ తన సైన్యాలను ఈ సరిహద్దులో ఒక మూడు ప్రాంతాలలో కేంద్రీకరిస్తున్నట్లు గూడా వార్తలు వస్తున్నాయి.

ఈ మధ్యనే నేపాల్ విదేశాంగశాఖ అధికారి ఒకరు గంగ దాకా నేపాల్ భూమి అని ప్రకటించి వుండటం గమనించవలసిన విషయంగా పరిశీలకులు భావిస్తున్నారు. —వాషిన్

పాకిస్తాన్ స్కూళ్ళలో బాలికల నృత్య ప్రదర్శనల నిషేధం

పెషావర్, నవంబర్ 6: పాఠశాలల్లో జరిగే వాంఛిత కార్యక్రమాలలో బాలికల నృత్య ప్రదర్శన నిషేధించబడింది.

ఈ విషయాన్ని పశ్చిమ పాకిస్తాన్ విద్యామంత్రి, లీగ్ మహిళా విభాగ పరిశీలకురాలు బేగం మహమ్మదా పరిశీలకురాలు చెప్పడం చేశారు. శాంతి విధంగా బాలికల పాఠశాలలన్నిటికీ పర్యవేక్షకులు పంపామని వారు తెల్పారు.

చౌఎన్‌లైతో పాక్ రాయబారి భేటి

పెకింగ్, నవంబరు 6: చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై నేడు పాకిస్తాన్ రాయబారి శ్రీ ఎం. ఎం. రజాను కలుసుకున్నారని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

చిసుల్‌పై దాడికి చైనా ఆయత్తం

నేపాలో చైనాభారతగస్తీదళాల సంఘర్షణ

న్యూఢిల్లీ, నవంబరు 6:

ప్రపంచంలో కెల్లా ఎత్తయిన చిసూల్ విమానాశ్రయంపై దాడికి చైనీయులు సన్నద్ధులవుతున్నారని స్పష్టపడుతున్నది. లడఖ్‌లోని ఈ చిసూల్‌కు కొద్ది మైళ్లలోని సైనికస్థావరాలకు చైనా అదనపుబలాలు వచ్చాయి.

చిసూల్ విమానాశ్రయం భారతదే. నేపాలో సుబన్సరీ డివిజన్‌లో భారతి గస్తీదళానికి, చైనా సైనికులకు మధ్య కాల్పులు జరిగాయి. ముందు చైనీయులు కాల్పులు జరుపగా, మన సైనికులు ఎదురుకాల్పులు కాల్చికొంటి మరికి చైనీయులను హతమార్చారు. మన సైనికుల కేలాంటి నష్టము కలుగలేదు. పెక్కు మహన్ క్రేడికి 10 లేక 12 మైళ్ల దక్షిణంగావున్న ప్రదేశంలో మరో కాల్పులు జరిగాయి. ఇది సైనికస్థావరంలోపల జరిగిన ఘర్షణకాదని, గస్తీదళాలమధ్య జరిగిన ఘర్షణేనని, సుబన్సరీ డివిజన్‌లో చైనీయులు మిక్మహన్ క్రేడి దాటి యింతలోపలికి రావడాన్ని చూడటం యిదే ప్రథమమని రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి చెప్పగా.

లోహిట్ పరిహద్దు డివిజన్ (నేఫా) లో తూర్పుచివర వాలాంగ్ పరిసరాలలోని భారతి సైనిక స్థావరాలవైపు రామ ప్రయత్నించిన చైనా సైనిక బృందంపై భారతి సైనికుల కాల్పులు జరిపారు. చైనా సైనికులు విధి లేక వెనక్కు వెళ్ళిపోయారు. ఈ సంఘటన లోహిట్ నదికి పశ్చిమదిశన జరిగినట్లు తెలుస్తున్నది. బ్రహ్మపుత్రి ఉపనది అయిన లోహిట్ నదికి చైనీయులు కిబుటూవద్ద దాటివుండవచ్చు. భారత్ జరిపారు. పాకిస్తాన్ కాల్పులమైకిబుటూ పోరాటప్రారంభంలో చైనాసేనల వశమైంది.

తవాంగ్ రంగంలో పరిస్థితిలో మార్పేమీలేదు. చైనా సైనికులు యింకా పరిధిలోనే వున్నారు. ప్రారంభంలో ఆక్రమించుకొన్న పుంగాగా మిషావరంనుంచి చైనీయులు వెనక్కు పోగూడదు.

అయితే అంతా క్యాంపులో కలుపకున్నాక వారికి మనస్సుకుదిలపడింది. వారికి మనస్సు కుగుటపడింది.

చైనా సైనికులపై ఫిరంగి కాల్పులు

చైనా నిరసన: హెచ్చరిక

పెకింగ్, నవంబరు 6: పరిహారు సమీప సైనికులపై భారతి సైనికులు ఫిరంగి కాల్పులు జరిపారంటూ చైనా నేడు భారత్‌కు నిరసనపత్రం పంపిందని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది. ఆత్మరక్షణకై చైనా సైనికులు ఎదురుకాల్పులు జరుపవలసివస్తుందని చైనా హెచ్చరించిందట.

లడఖ్‌లోని చిసూల్, తవాంగ్ ప్రాంతాలలోని భారతి సైనికులు నవంబర్ 3 వ తేదీనుంచి టిబెట్‌లో చైనా సైనికులపై 170 సార్లు ఫిరంగి కాల్పులు జరిపారని, చైనా భూభాగంపై కొత్త గా దాడిచేసేందుకు భారత్ సైన్యాలను బిమాలో (ప్రాంతంలో) పంపిందని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

చుసుల్ రక్షణ

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 7: లడక్‌లో చుసూల్ ఇంకా మన చేతుల్లోనే వున్నదనీ దానిని గట్టిగా రక్షించడం జరుగుతున్నదనీ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి తెలియజేశారు.

ఆసియా చరితలో నూతన ఘట్టం

చైనా దురాక్రమణపై రాజేన్‌బాబు వాఖ్య

పాట్నా, నవంబరు 6: భారత్‌పై చైనా దాడి ఆసియాలో జరిగే యుద్ధాలలో ఒక నూతనఘట్టం ప్రారంభమైందని మాజీ రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాద్ నేడిక్కడ చెప్పారు. ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఈ దురాక్రమణవంటిది ప్రపంచ చరిత్రలోనే కొనసాగదన్నారు.

"స్నేహంగావున్న ఒక పొరుగు దేశం అకస్మాత్తుగా వెన్నుపోటు పొడిచింది. చర్చలు సంప్రతింపులు సరిచేసి వల్లిస్తూ మోసానికి దిగింది. ఈ పనులను మనం ఎగుర్కోవలసివున్నది. ఇందుకు ప్రభుత్వాన్ని అన్ని విధాల ప్రజలు బలపరచాలి. ఉత్పత్తి అధికం చేయాలి. సైనికులకు ఆహార పదార్థాలు సక్రమంగా పరిపూర్ణ పరుపగా జరుగుతూ వుండాలి."

"స్త్రీలు స్వెట్టర్లు, మఫ్లర్లు, పాట్‌కింగ్స్, అల్లి పంపిస్తూ వుండాలి. ఇందుకు కుటీర పరిశ్రమ సంఘాలు నెలకొల్పాలి" అని విజ్ఞప్తి చేశారు.

చైనా దండయాత్రవల్ల ఆసియాకు ప్రమాదం

బిష్ ప్రధాని వివరణ

ఎడిన్‌బర్గ్, నవంబరు 6: భారత్‌పై చైనా దురాక్రమణ శాంతియుత సంప్రతింపులకు విరుద్ధమే గాక, ఆసియా రాజ్యాల శక్తి సంపదలలో ఎడమ దిక్కులు సంభవించి ఆ ప్రాంతంలో ఘర్షణ ప్రమాదాలను ఎక్కువ చేస్తుందని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ హెచ్చరించారు.

సౌదీఅరేబియాపై ఎమెన్, ఈజిప్టుల తీవ్ర దండయాత్ర

డమాస్కస్, నవంబరు 7:

అరబ్ రిపబ్లిక్ సేనలు, యెమెన్ విప్లవప్రభుత్వం సేనలు సౌదీ అరేబియాపై పెద్దఎత్తు దండయాత్రను ప్రారంభం చేసినట్లు నిన్న మక్కా రేడియో ప్రకటించింది.

ఈ జెట్టు విమానాలు, డిస్ట్రాయర్లు ఈ దాడిలో పాల్గొంటున్నాయని, యెమెన్ సరిహద్దులకు సమీపంలో వున్న సౌదీ గ్రామాలు, అల్ మావ్ పన్, అల్ ఖలాఫ్‌లపై ఈజిప్టు విమానాలు దాడిచేశాయని, ఇందువల్ల చాలానష్టం సంభవించిందని సౌదీ అరేబియా రక్షణశాఖ ప్రకటించింది.

తన దేశాన్ని రక్షించుకునే హక్కు సౌదీ అరేబియాకు వున్నట్లు, ఇప్పుడు జరిగిన ఈ చర్యలకు ఈజిప్టు ప్రభుత్వాన్ని బాధ్యం చేస్తున్నట్లు గూడా ఈ ప్రకటన సౌదీ రక్షణశాఖ విశదం చేసింది.

లొంగుబాటు పరతులకు సమాధానం కావాలంటే

భారత్‌కు చైనానుంచి ఇ.కో లేఖ

పెకింగ్, నవంబరు 6: సరిహద్దు సంఘర్షణ నివారణకు తాము గతమాసం పంపిన ప్రతిపాదనలకు ఖచ్చితమైన సమాధానం యివ్వవలసిందిగాకోరుతూ చైనా భారత్‌కు నేడొక లేఖ పంపిందని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఆక్టోబరు 26 న భారత్ పంపిన లేఖకు యిది సమాధానంగా పంపబడినదని, మొదట దాడి జరిపింది భారతేనని సంప్రతింపులకు అవకాశం లేకుండా చేసింది భారతేనని నవచైనా వార్తాసంస్థ ప్రకటించి తికొత్తగా దాడులు జరిపేందుకు భారత్ సైన్యాలను సమీకరిస్తున్నదని, భారీ ఎత్తున ఆయుధ సామగ్రిని భారత్ అమెరికానుండి పరఫరా చేసుకోవడం తీవ్రమయిన పరిణామని నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది. వాస్తవానికి (ప్రాంతంలో) కందకాలు త్రవ్వుకొనివున్న భారతి సైనికులు చైనా సరిహద్దు సైనికులపై నవంబర్ 4, 5 తేదీలలో 193 సార్లు ఫిరంగులు కాల్చి, చాలామందిని హతమార్చారట. టిబెట్ తూర్పుప్రాంతంపై నిన్న భారతి విమానము ఎగిరిందని నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది.

'సెంటో' రక్షణసంఘం

కరాచీ, నవంబరు 6: 'సెంటో' సైనికసంఘ సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది. రెండు రోజులపాటు జరిగే యీ సమావేశానికి పాకిస్తాన్ సర్వసేనాని జనరల్ మహమ్మద్ మూసా అధ్యక్షత వహించారు. ఇరాన్, టర్కీ, పాకిస్తాన్, ఇంగ్లండ్, అమెరికా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

చైనా దురాక్రమణ నెదుర్కొడానికి భారత్‌కు అమెరికా, ఇంగ్లండ్ దేశాలు అయుధాలు పరఫరా చేసే పక్షమున పాకిస్తాన్ యీ సమావేశంలో నేడిక్కడ అందని పాకిస్తాన్ పత్రికలు ప్రకటించాయి.

బొంబాయి, నాగపూర్‌లలో కమ్యూనిస్టుల అరెస్టు

చైనా అనుకూలవర్గంపై దేశరక్షణ ఆర్డినెన్సు ప్రయోగం

బొంబాయి, నవంబరు 7:

బొంబాయినగరంలోను, థాణా జిల్లాలోను దాదాపు 10 మంది కమ్యూనిస్టులను భారతరక్షణ ఆర్డినెన్సు క్రింద పోలీసులు నిర్బంధంలో పెట్టినట్లు అధికారికంగా ప్రకటించబడింది.

ఇప్పుడు అరెస్టుచేయబడిన వీరు "చైనా అనుకూల" వర్గానికి చెందినవారట.

ఈ నిర్బంధంపబడిన వారిలో థాణా జిల్లా కమ్యూనిస్టు శాఖ కార్యదర్శులు శ్రీమతి గోదావరి పరులేకర్, శ్రీ బి. ఎస్. ధూమే, బొంబాయి కార్పొరేషన్ సభ్యుడు లక్ష్మణ అక్కాయ్ గోరేలు వున్నారు.

నాగపూర్‌లో 6 గురి నిర్బంధం

నాగపూర్ నగరంలో పోలీసులు నేడు శ్రీ ఎ. బి. బర్ధన్‌తో సహా 6 గురు కమ్యూనిస్టులను భారతరక్షణ ఆర్డినెన్సు క్రింద నిర్బంధంలోకి తీసుకున్నారు.

బొంబాయి కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బి. పి. పంజేకిరి ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడి చేశారు. తమ విధంగా కమ్యూనిస్టులలో బాలికా పాఠశాలలన్నిటికీ పర్యవేక్షకులు పంపామని వారు తెల్పారు.

శ్రీ ఎం. జి. దేశాయ్‌తో రాయబారుల చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 6: రష్యా, అమెరికా, ఫ్రాన్సు రాయబారులు నేడు విదేశాంగమంత్రి శ్రీ ఎం. జి. దేశాయ్‌ని కలుసుకొని సరిహద్దు సంఘర్షణ విషయమై చర్చలు జరిపారు.

టర్కీ రాయబారి, ఇటలీ రాయబారి (ప్రధాని నెహ్రూను కలుసుకొని, భారత్‌వాదం అంగీకరిస్తూ, మన భూభాగాన్ని తెల్పుతూ తమ ప్రభుత్వాలు పంపిన సమాధాన లేఖలను శ్రీ నెహ్రూకు అందజేశారు.

అస్సాం రైఫిల్స్ దళ సభ్యుల కుటుంబాలు

మిసామరి క్యాంపుకు సురక్షితంగా చేరిక

న్యూఢిల్లీ, నవంబరు 6: నీఫాలో భారతి సరిహద్దు రక్షణస్థావరాలలో అస్సాం రైఫిల్స్‌దళ సైనికులతోబాటు వుండే వారి కుటుంబాలు-సుమారు 200 మంది స్త్రీలు, పిల్లలు చాలాకష్టాలకోర్చి కాలినడకన తేజ్‌పూర్‌కు 20 మైళ్ళలోని మిసామరి క్యాంపుకు చేరుకున్నారని నీఫాలోని భారతి సైనిక ప్రధాన కార్యస్థావరాలకు వార్తలందాయి.

కుటుంబాలను తమవెంట వుంచుకునేందుకు అస్సాం రైఫిల్స్‌దళ సభ్యులకు అనుమతివుంది.

చైనా సైనికులు సరిహద్దువద్ద దాడి ప్రారంభించగానే ఈ 200 మంది స్త్రీలు తమ మగవారిని చైనా దాడి ప్రతిఘటించేందుకు వదలివేసి, నెంకిన పసిపిల్లలను కడుపులో పెట్టుకొని ప్రాంతానికి బయలుదేరారు.

తమ రక్షణకు సైనికులెవ్వరూ లేకున్నా, కొద్దిపాటి ఆహారముతోనే భరించరానివిధిలో దుర్గమారణ్యాలలో ఎత్తైనకొండలను ఎక్కుతూ, కిందికి దిగుతూ కొన్నిరోజులు నడిచి ఈ రెండు వందల మంది స్త్రీలు మిసామరి క్యాంపు సురక్షితంగా చేరుకున్నారట. దారిలో ఒక కుటుంబానికి చెందిన పిల్లలు కొన్ని సందర్భాలలో విడిపోవడం కూడా జరుగుతూ వుండాలి."

"స్త్రీలు స్వెట్టర్లు, మఫ్లర్లు, పాట్‌కింగ్స్, అల్లి పంపిస్తూ వుండాలి. ఇందుకు కుటీర పరిశ్రమ సంఘాలు నెలకొల్పాలి" అని విజ్ఞప్తి చేశారు.



కావలెను

[illegible] ఆంధ్రపత్రిక, [illegible] తులను చార్ [illegible] యింపుకొనుటకు [illegible] కావలెను.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

వేలంద్వారా అమ్మకము

1946 మోడల్, ఓపన్ "ఫోర్డ్" ఎపివి 352 లారీ ఒకటి 1962 నవంబరు 15 వ తేదీ మ॥3 గంటలకు నాపైటి లారీ ఆవరణములో బహిరంగ వేలం వేయబడును. వేలంలో పాల్గొనువారు డిపాజిట్టు క్రింద రూ. 500/- వెల్లింపవలెను. బిడ్డిని పాటించిన పక్షమున పనిచేయు గంటలలో తనిఖీ చేసికొనవచ్చును.

ఇతర వివరములు ద సెక్రటరీ, అనకాపల్లి కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్ తుమ్మపాల, విశాఖజిల్లా వారివద్దనుండి పొందవచ్చును.

ది అనకాపల్లి కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ సొసైటి లి॥ కె సెక్రటరీ.

క్రీడలు

శ్రీ వేంకటేశ్వరపై ఆంధ్ర వాలీబాల్ జట్టు గెలుపు

తిరుపతిలో అంతర్విశ్వవిద్యాలయ పోటీలు

తిరుపతి, నవంబరు 6: దక్షిణమండల అంతర్విశ్వ విద్యాలయ వాలీబాల్ టోర్నమెంటులు నేడిక్కడ విశ్వవిద్యాలయ క్రీడాస్థలంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడు ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వరను 15-9, 15-18 పాయింట్లతో ఓడించింది.

ఇంతకుముందు జరిగిన మ్యాచీలో ఉత్కళ, గుజరాత్ పై 15-13, 15-13 పాయింట్లతో గెలుపొందింది.

స్త్రీల పోటీలు రద్దు చెయ్యబడినవి.

ఏ. పి. రంగాచే స్వర్ణ పతకం సమర్పణ

జాతీయ రక్షణ నిధికి

విజయవాడ, నవంబరు 5: ప్రముఖ వ్యాయామ నిపుణుడు 'యోగ వ్యాయామసింహ' డాక్టరు ఎ. పి. రంగా (ప్రకృతి చికిత్సాలయం-పటమటలంక) ప్రధానమంత్రి ప్రారంభించిన జాతీయ రక్షణ నిధికిగాను తేదీ 1947 సంవత్సరమున వ్యాయామ రంగములో గెలుపొందిన సువర్ణ పతకమును యువజన కాంగ్రెసు తిరుపున విశాఖంగా స్థానిక బ్యాంకువ్యాపారం పంపించారు.

అంతేగాక జాతీయ రక్షణ నిధికై ప్రభుత్వం అధ్యక్షతన 'యోగ వ్యాయామ బల ప్రదర్శనాలు' ఏర్పాటు చేయబడేపక్షంలో తాను తన శిష్యబృందంతో సహాయనిధి సేకరణకు తోడ్పడగలందులకు సిద్ధముగా యున్నానని తెలియజేస్తున్నారు.

గ్వాలియర్, నవంబరు 5: గతరాత్రి ఇక్కడ సమాప్తమైన ఎనిమిదవ జాతీయ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఢిల్లీ ప్రతినిధులు టీమ్ ఛాంపియన్‌షిప్‌ను, స్త్రీల, పురుషుల, బాలబాలికల వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను సాధించారు.

ఇతర వివరములివి: ద్వితీయస్థానాలు: టీమ్ ఛాంపియన్‌షిప్: పంజాబ్; బాలురు, బాలికలు: పశ్చిమ బెంగాల్.

వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌లు:
పురుషులు: హర్దీప్ సింగ్ (ఢిల్లీ).
బాలురు: భగవాన్‌దాస్ (ఢిల్లీ.)

పత్రికము

మాచర్ల విశాలమండి మినుము తయారైన గిర్ కట్టర్స్, 1 డి.పి.-3 డి.పి. కాయిన్‌కిల్ (స్క్వేర్-టి) కట్టర్స్, అడ్జస్టబుల్ హోల్డ్ రీమర్స్, డబుల్ యాంగిల్ (ఫ్రాన్ ఫోర్డ్ స్టాండర్డ్-1" వరకు సెక్రట్రియేట్‌లలో తెలుగులో పనిచేయుట: హెచ్. ఎస్. ఎస్. ఆకారం గల మరియు కొత్త డ్రిల్ జిగ్ పనిచేయుటకలవు. వివరాలకు: M/s Expert Machine Tools Co. 96, Nagdevi Cross Lane, Bombay-3. Phone / 322647. తంతి: Involute

శుభవార్త

రావూస్ ప్రాపర్టీస్, గుంటూరు-1
ఫోన్ నెంబరు: 598

చాల ఎండుగాయున్న వ్యాధులకు హోమియోపైథ్యులు Dr. N. V. S. రావుగారు (పరిశోధన 10-వ తేదీనుండి 14-వ తేదీవరకు, 23-వ తేదీనుండి 27-వ తేదీవరకు మద్రాసులో పెరియమెట్టువద్ద 3/8, కేలర్ అపార్టుమెంట్ యందు ఎక్సెల్ లాడ్జిలో (XL Lodge) బసచేయుదురు. పగలు 8 గం॥ నుండి 1 గంటవరకు రోగులతో సంప్రదించెదరు. రోగులు తెల్లవారి యే ఆహారము సేవించకుండా రావలయును. వైద్యపరీక్షకరమునకు లేకుండానే నాడీ పరీక్షద్వారా వ్యాధి నిర్ణయింతురు. సలహాలు ఉచితము.

సమాచార పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

1963 – ఆంధ్రప్రదేశ్ డైరీ ముద్రణ

1963 – సచిత్ర డైరీని ముద్రించడానికి రెండు ప్రతులలో సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. "1963 – ఆంధ్రప్రదేశ్ డైరీ ముద్రణకై" అని టెండరుపై స్పష్టంగా వ్రాయాలి. హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టరు తమ కార్యాలయంలో హాజరు అయిన టెండరుదార్లనుమతులలో పై టెండర్లను తెరుస్తారు. నరేంద్ర బూథర్,
డైరెక్టరు, సమాచార పౌర సంబంధాల శాఖ, హైదరాబాదు.

మైసూర్‌లో గుంటూరుకు 4 విజయాలు

హిందూ కాలేజి బాస్కెట్ బాల్ జట్టు అనుభవాలు

గుంటూరు, నవంబరు 5: గుంటూరు హిందూ కాలేజి బాస్కెట్ బాల్ జట్టు క్రిందటి నెల చివరివారంలో మైసూర్ రాష్ట్రంలో పర్యటించి ఐదు మ్యాచీలలో నాల్గింటిని గెలుచుకొన్నది.

ఫలితముల వివరమిది:

గుంటూరు: బెంగుళూరు గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి 80-39 పాయింట్లు (గెలుపొందిన జట్టులో జి. వెంకటేశ్వర్లు 20, ఆర్. శ్యామసుందర్ 18 పాయింట్లు సంపాదించారు.

గుంటూరు: నేషనల్ కాలేజి స్పోర్ట్స్ క్లబ్ 71-39 (గుంటూరు-జి. వెంకటేశ్వర్లు-20, హెచ్. సోమయ్య-18, పి. శ్రీనివాస మూర్తి-16.)

గుంటూరు (పి. శ్రీనివాస మూర్తి 29, జి. వెంకటేశ్వర్లు 26, హెచ్. సోమయ్య 20): బెంగుళూరు వై. ఎమ్. సి. ఎ. 40-50.

వై. ఎమ్. ఎమ్. ఎ. బెంగుళూరు: గుంటూరు హిందూ కాలేజి (జి. వెంకటేశ్వర్లు-కెప్టెన్ 5-22, హెచ్. సోమయ్య 18, పి. శ్రీనివాస మూర్తి-14) 90-61.

గుంటూరు (హెచ్. సోమయ్య-28, వెంకటేశ్వర్లు-19, మూర్తి 16): బెంగుళూర్ యంగ్ బయనీర్స్ స్పోర్ట్స్ క్లబ్ 75-73.

పైన పేర్కొన్న ఆటగాళ్ళు కాకినుంటూరు జట్టులో టి. సాంబశివరావు, ఆర్. శ్యామసుందర రావు, జి. వెంకటరావు, ఏ. కృష్ణమూర్తి, ఎమ్. శ్రీ హరి గారలు కలరు. కళాశాల వ్యాయామ విద్యాశాఖ సహాయాధ్యాపకుడు శ్రీ వై. బాలకృష్ణ మూర్తి జట్టు మేనేజరుగా, శిక్షకుడుగా వెళ్ళారు. (స్వ. వి.)

ఆంధ్ర పోలీస్ క్రీడోత్సవాలు

బందరులో

బందరు, అక్టోబరు 28: కృష్ణాజిల్లా పోలీసుల ఆటలపోటీలు ఇటీవల ఇక్కడి పోలీసు మైదానములో జిల్లా అధికారి శ్రీ కె. రామకృష్ణ చెట్టి క్రీడాపతాకం ఎగురవేయటంతో ప్రారంభమయి పోయింతానికి సమాప్తమయ్యాయి.

బహుమతి ప్రదానోత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ యార్లగడ్డ శివరావు (ప్రభాకర్) అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు పతి మణి శ్రీమతి పిరిసకిరి ఎం. ఎస్. బహుమతులు పంచారు.

నాగేశ్వర విద్యాసంస్థల శ్రీ దాలి పరి పిల్చివారిత్వంలో సభ జరిగింది. జిల్లా పోలీసు అధికారి, మంత్రివర్గ, కలెక్టరు దంపతులు, వేదిక మీద తీసుకువచ్చి వస్త్రములతో అసీనులను చేశారు. ఉపజిల్లా మృతి పొందిన పోలీసు కానిస్టేబుళ్ళకు నివాళి అర్పించారు. పి. కిరణ్ బాబు ప్రార్థన చేశారు. అనంతరం ప్రముఖులు ప్రసంగించారు. బందరు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ పి. నారాయణరావు వందన సమర్పణ చేశారు.

ఈ సంవత్సరం ఛాంపియన్‌షిప్పులను బందరు రిజర్వ్ పోలీసు, బందరు సబ్ డివిజను తేలూకా లోకల్ పోలీసులకు లభించాయి.

ఆటలు-విశేషములు: టగ్ ఆఫ్ వార్: బందరు ఆర్మెడ్ రిజర్వు, 100 మీ. రేస్: యం. వి. జి. నాగేశ్వరరావు, (పీరు భీమవరం, విజయవాడ రూరల్ సబ్ యిన్స్పెక్టర్లు), 100. మీ. రేస్: తాలూకా పోలీసులకు: కుటుంబరావు, 200. మీ. రేస్: వెంకటనారాయణ, 400. మీ. రేస్: యం. వి. నాగేశ్వరరావు, 4 × 100 మీ. రిలే: విజయవాడ ఆర్మెడ్ రిజర్వు, 4 × 400 మీ. రిలే; బందరు ఆర్మెడ్ రిజర్వు, టీమ్ ఆఫ్ ఫీల్డ్: బందరు రిజర్వు, డ్రిల్లు: విజయవాడ రిజర్వు; 100 మీ. పి. సి. 1868 కుటుంబరావు, 200 మీ పి. సి. 1868 బం. స. డి. 400 మీ. రిలే: బందరు సబ్ డివిజను, 4 × 400 మీ. రిలే: బందరు సబ్ డివిజను, షూటింగ్: బందరు సబ్-డివిజన్: టగ్ ఆఫ్ వార్: బందరు సబ్ డివిజను, డ్రిల్లు: బందరు సబ్ డివిజను, 800 మీ. యం. నాగేశ్వరరావు, 1500 మీటర్లు: విలియమ్సు, 5000 మీ: ఎం. నాగేశ్వరరావు, 10000 మీ. ఎం. నాగేశ్వరరావు, 110 మీ. అడ్డు: సులేమాన్ విజయవాడ, 400 మీ. అడ్డు: ఎం. వి. నాగేశ్వరరావు, షూటింగ్: 100 గజాలు (1) విలింగ్టన్ బందరు, 800 గ. ఫో. కె. జేమ్సు విజయవాడ; రిజర్వు 200 గ: ప్రకాశరావు బందరు, 300 గ. క్యా: సుబ్బారావు బందరు.

ఇన్‌స్పెక్టరు హండికాక్ జె. బి, నకడమన్. హ్యాండ్ సైకిల్ ఆఫీసుస్టాఫ్: (1) వి. యస్. మోహనరావు. విచిత్ర కసరత్తులు: (1) రాఘవులు (2) ఆంజనేయులు, బాందురేస్: హ్యాండ్ సైకిల్ (2) మహమ్మదరాజ్, 1500 మీ (పబ్లిక్) వి. కృష్ణమూర్తి (యస్. పి. సి. సార్జెంట్) (2) కె. నాగేశ్వరరావు తమ కార్యాలయంలో హాజరు అయిన టెండరుదార్లనుమతులలో పై టెండర్లను తెరుస్తారు. నరేంద్ర బూథర్,
డైరెక్టరు, సమాచార పౌర సంబంధాల శాఖ, హైదరాబాదు.

మైసూరులో మహారాజా

బెంగుళూరు, నవంబరు 6: మైసూరు మహారాజా మీద మైసూరు ప్రజలకు గాఢాభిమానం వున్నందున, రాష్ట్రంలో జరిగిన, అపూర్వమైన సర్వశిక్షులకు మహోన్నతుడానికి వీలుగా, మైసూరు గవర్నరు రాజా శ్రీ జయచామరాజ వడియార్ పదవీ కాలాన్ని ఈ నెలనుంచి కొలపరిమితి లేకుండా పొడిగించవలసిన తెలుస్తున్నది. కనక అదిలో కేంద్రం నిర్ణయించినట్లుగా మైసూరు మహారాజాను మద్రాసు గవర్నరుగా నియమించవని చెబుతున్నారు. దేశంలో ఏర్పడినఅత్యవసర పరిస్థితుల దృష్ట్యా గవర్నరు పదవుల మార్పుకు కేంద్రం సుముఖంగా లేదని తెలుస్తున్నది. (స్వ. వి)

మార్కెట్ ధరలు

హైదరాబాద్, నవంబర్ 7:
శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.

1. నవుబియ్యం	63/80
2. దొడ్డు బియ్యం	47/51
3. అక్కులబియ్యం	55/59
4. నంబరు 19 బియ్యం	48.50/55
5. గొట్టిబి బియ్యం	45/48
6. నెం. 24 బియ్యం	67/68
7. ఎస్. కె. కే. బియ్యం	64/65
8. కుసుమ బియ్యం	60/61
9. కె. 12 బియ్యం	63/64
10. ఢిల్లీ భోగాలు బియ్యం	61.00
11. తెల్ల జొన్నలు	49/58
12. తాపీ జొన్నలు	38/44
13. పచ్చ జొన్నలు	35/36
14. పసుపు	162/178
15. కందులు	62.50/64
16. ఎర్ర కందులు	58/60
17. పెసలు	47/48.50
18. మినుములు	68 50/73.55
19. శనగలు	
20. శనగలు	48/51
21. ఉలవలు	32/33
22. నల్లబు	55
23. మిర్చి	340/390
24. చింతపండు	90/110
25. ఉల్లిగడ్డ	16/20
26. గోధుమలు	62/74.50
27. ఎర్ర గోధుమలు	
28. కుళ్ళు గోధుమలు	
29. మరుమలు	68/72
30. మువ్వలు	95/110
31. ఇలాతి పసుపు చిన్నది	80/90
32. ఇలాతి పసుపు పెద్దది	103/104
33. ఆముదాలు	58/62
34. వత్తి గింజలు	38.50/39
35. మూవె	18.37
36. పెద్ద కందిపప్పు	83/85
37. చిన్న కందిపప్పు	78/80
38. పెసరపప్పు	103/105
39. శనగ పప్పు	67/69
40. పీర శనగ పప్పు	56/62
41. మినపప్పు	76/77
42. అంక పప్పు	52/55
43. ఇదియాలు	58/60
44. ఇలాతికాయ	38/56

బంగారు మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 7: నమ్మదాల రామలింగయ్య గారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధి యాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. బంగారం	121.00
2. ఆభరణ చీపురు	121.25
3. పసరము	94.00
4. వెండి 100 తులాలు	210.00
5. వెండి చిల్లర తులం	2.18

మద్రాసు

మద్రాసు, నవంబర్ 7:

నవరసు 8 (గ్రాములు)	రు. 87.00
మైసూరు బంగారం 10 (గ్రాములు)	రు. 107.50
మూసా బంగారం 10 (గ్రాములు)	రు. 106.00
వెండి దిమ్మెలు రెడి 1 కిలో (గ్రాం)	రు. 223.00
వెండి చిల్లర ధర 10 గ్రాములు	రు. 2.30

చక్కెర

100 కి. గ్రాములు బస్తా రు.

పాకి	109-37 టు 109-69

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 3 యస్. యం. ఎ.

రెడి	రు. 179.00
326.80 కిలోగ్రాం తిరువత్తూరు	రు. 157.00

(80 కిలోగ్రాం వేరుశనగకాయలు మేలురకంపంట)

వేసవిపంట	69/70

16.5 కిలోగ్రాం

స్పిలన్ యం. యస్.	రు. 53—25
అరోన్	రు. 52—50
రజా	రు. 52—50

'చివరకు కాంటినీ పెట్టుకున్నా నాలో దేశభక్తి కొరవడదు'

కృష్ణమీనన్ ప్రకటన: మాతృభూమి రక్షణకు సర్వం త్యాగంచేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 6: "ఎవరు ఏమిచెప్పినా చైనీయులు మన భూభాగాన్ని విడిచి వెళ్ళినంత వరకూ వారితో సమాలోచనలు జరిపేదిలేదని రక్షణ సామగ్రి ఉత్పత్తిమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

చైనీయులు ఆక్రమించుకొన్న ప్రతి అంగుళం భూమిని తిరిగి వారికిముండి స్వాధీనం చేసుకోవాలన్న ప్రభుత్వ కృతనిశ్చయాన్ని పునరుద్ఘాటిస్తూ "ఇందుకోసం మన సర్వస్వాన్ని త్యాగం చెయ్యాలన్న సంకల్పం పటుదల మనకు కలదని" శ్రీ మీనన్ చెప్పారు.

"మాతృభూమి గౌరవ మర్యాదలను కాపాడేందుకు "ప్రతిపౌరుడు తన సర్వస్వం త్యాగం చెయ్యాలని శ్రీ మీనన్ విజ్ఞప్తి చేశారు. "మనం ప్రపంచశాంతికోసం ఈ దేశంలో శాంతికోసం పాటుపడదాం. కాని భూమిమీద మాకరిలి మనమూ ప్రయత్నించెయ్యం. అది మన విధానం" అని వారు అన్నారు.

ఇందుకు దేశంలోని సాధన సంపత్తిని సమీకరించుకొనటం అవసరమని శ్రీ మీనన్ చెప్పారు. "నేను ప్రభుత్వంలో ఉన్నా, పార్లమెంటులో ఉన్నా, లేదా కాన్‌టీన్ పెట్టుకున్నా ఫరవాలేదు. నేను ఈ దేశపౌరుణ్ణి మనకు వీలైన సహాయం చేస్తామంటే అడుక్కోగలిగే వారు ఎవరూ ఉండరు."

"నాకు సంబంధించినంతవరకు మన ఈమాతృభూమియందుమాత్రమే నాభక్తి శ్రద్ధలు వెల్లడిస్తున్నాను. ఈ దేశపౌరుడుగా తప్పనిసరి ఎలాంటిగౌరవం, మర్యాద, అశలేవు. అది లేకపోతే మీరు నేను కూడా ఉండం." అని శ్రీ మీనన్ వివరించారు.

మాతృభూమి గౌరవ మర్యాదలను కాపాడటం కంటే గొప్పత్యాగం మరొకటి ఉండదని శ్రీ మీనన్ చెప్పారు. అందువల్ల ప్రజలు తమ శక్తిని యావత్తు సమీకరించుకోవాలనీ, ప్రస్తుతంలో వారి ఆయుధాలు బాగా పనిచేసినా "మన హృదయాలు, కండరాలు వజ్రకన్న వాటికంటే బలిష్ఠమైనవి కావన" చైనీయులకు ఎరుకపరచాలనీ, తెల్పారు.

అనేక రకాలు ఎదుర్కొనవలసి వచ్చినా ప్రస్తుతం భారతీయ సైనికదళాలు బ్రహ్మాండమైన శక్తితో పటిష్ఠమైన సాహసవీరులను నిర్మించుకోగలిగాయని శ్రీ మీనన్ తెలియజేశారు. పరిస్థితులు కిష్టంగా ఉన్నా "మాపు భీతి ఎరుగని శత్రువు"తో విరోచితపోరాటం సల్పుతున్న భారతీయ సైనికాధికారులకు, సిబ్బందికి ఆయన జోహారు అర్పించారు.

"వారు ప్రదర్శిస్తున్న పరాక్రమం, శౌర్యం ప్రపంచ చరిత్రలోనే ఇంతకు మునుపు కనీ విని ఎరుగనట్టిది." అని శ్రీ మీనన్ చెప్పారు.

చైనా దురాక్రమణపై టిటోకు ప్రధాని లేఖ

బెల్గ్రేడ్, నవంబరు 6: యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటోకు ప్రధాని శ్రీ నెహ్రూ పద్నాలుగు పేజీల ఒక సందేశం పంపించారని సందేశంలో చైనా-భారత్ సరిహద్దు వివాదం గురించి ప్రస్తావించబడి వున్నదని అధికార వార్తాసంస్థ 'టాంజగ్' నేడు ప్రకటించింది.

లభించాయి. (స్వ.వి.)

అనంతపురం పోలీసు ఆటలు

అనంతపురం, అక్టోబరు 28; ఇటీవల పోలీసు కాలేజి గ్రౌండ్సులో వివిధ ఆటలలో పోలీసువారికి పోటీలు జరిగినవి. జిల్లా కలెక్టరు శ్రీ యం. యం. హక్ ఆధ్వర్యములో జరిగిన సభలో శ్రీమతి హక్ పోటీలలో గెలిచిన వారికి బహుమతులు పంచిరి.

జిల్లా కలెక్టరున్ను, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ సల్లా నాగారును ఆ సమయమున ప్రసంగించుచు ప్రజలు పెద పరిస్థితులలో పోలీసులతో సహకరించ వలెననియు స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత పోలీసులపని మరీ బాధ్యతతో కూడుకొన్నదనియు పోలీసులను ఆత్మీయతతో చూడవలెననియు తెలిపారు.

* * *

యుగోస్లావియా ఆటగాళ్ళ రాకకు ఫిలిప్పీన్స్ ప్రభుత్వానుమతి ప్రకటనలు నిరాకరించినందున ఫిలిప్పీన్స్ రాజధాని మనిలాలో డిసెంబర్ ఒకటవ తేదీనుంచి 15 వ తేదీవరకు జరుగవలసిన ప్రపంచం బాస్కెట్ బాల్ పోటీలను ప్రపంచ క్రీడాసంస్థ రద్దు చేసింది. వేరొక దేశంలో ఈ పోటీలు నిర్వహించబడుతవి.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం, నవంబరు 9

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమ వివరణ 7-15 గాంధీమార్గం (విజయవాడనుండి రిలే) 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-45 జపీద్ లతీఫ్; సితార్ 8-15 హిం. వా. 8-30 నోరి నాగభూషణం: వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 స్త్రీసంసార్ (హిందీ) 1-30 జపీద్ లతీఫ్ సితార్ 2-00 బిజలే 2-10 ఉ. వా. 2-20 బిజలే 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 మరాఠీ శ్రోతలకు 7-15 గాంధీఫన్ (హిందీ) 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 9-15 ఉ. వా. 9-30 కథాకోకిల రూపకం (విజయవాడనుండి రిలే) 9-45 హోమ్‌బెయ్ నాటిక (ఉర్దూ) 10-15 జపీద్ లతీఫ్ సితార్ 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వలె 9.00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వలె 12-10 ఎన్.ఎస్.ఎస్ శిబిరాలు: శెనగపు 12-30 ఎ వలె 1-00 ఎన్. రాజపణ్ణుల్ఖం 1-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9-15 నిశాభేరి; వాద్యచిత్రం 9-30 ఎ వలె 9-45 నోరి నాగభూషణం 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని (హైదరాబాదునుండి రిలే) 6-55 ప్రసార తీరంగిణి 7-15 గాంధీ మార్గము 7-30 జి. ఎస్. శాలసుబ్రహ్మణ్యం 8-15 హిం. వా. 8-30 హైదరాబాద్ వలె 9 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం 11-40 మాధ్యమిక పాఠశాలలకు (ప్రకృతి పరిశీలన: జలధరములు (ప్రసంగము) 12-10 నాదసుధ 12-30 కార్మికుల కార్యక్రమం 1 వయొలిన్ 1-30 గీతమంజరి 2 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 (ప్రాం. వా. 6-15 (గ్రామ. కార్య. 7-15 (గ్రామ. కార్య. 7-30 సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 9-15 రాగప్రహసనం 9-30 బిలోకెల 9-45 వయొలిన్ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్యాడల్ గల 7-00 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమవివరణ తెమిళిము. 7-15 7-30 తిరుచ్చిబలె 8.00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలలకు (తెమిళం) 1-00 హిందూస్థానీసంగీతం ఫ్లిమ్ సేన్ జోషి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన, గీతమంజరి 2-00 ఉ. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు 2.40 విరామసంగీతం 2-45 పాఠశాలలకు (తెలుగు) 3-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ముఖపేజీ: నిలయవిద్యార్థులు 5-45 గాంధీ అంజలి (తమిళం) 6-00 భజన 6-05 ప్రాంతీయ శ్రేయిదికల్ 6-15 (గ్రామస్థులను (తిరుచ్చి నుండి రిలే) 7-15 ఉ. వా. 7-30 వెంకటేశ్వరభాగవతర్: ఆర్. ఎస్. గోపాలకృష్ణన్. వయొలిన్ 9-00 వాద్య గోష్ఠి 9-15 కదంబం 9-30 మెల్లిశై: రామూ శారద 9-45 సంగీతామృతం— వి. దొరైస్వామి అయ్యంగార్: వీణ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8 60.98 మీటర్లు)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ వలె 7-15 సంగీతమంజరి 7-30 స్వామివాళ్ళ స్తోత్రం 8-16 ప్రసారసమాప్తి.

(211.3, 49.30 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తమిళము) 12.30 ఎ వలె 1-00 నూడక్ నిగప్పి స్త్రీలకు (తమిళం) 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వలె 2-40 ప్రసార సమాప్తి.

(211.3 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 6-0[illegible] ఎ వలె 6-15 వాతావరణసూచన వార్తలు జ్యోతిర్వార్తలు (ఆంగ్లం) 6-25 కార్యక్రమవివరణ (తమిళం) 6-30 కా. లక్ష్మి 7-15 సంగీతమాల 7-30 ఎ వలె 9 15 ఆంగ్లప్రసంగం 9-50 పాశ్చాత్య సంగీతం 10-[illegible] ప్రసారసమాప్తి.

పరదంవల్ల నష్టపడిన విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు సహాయం

అవసరమైనదా తా ప్రభుత్వం మంజూరు చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6: ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల, వరదలవల్ల విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు గొప్ప నష్టం సంభవించిన విషయం ప్రభుత్వానికి తెలుసునని, ఈ జిల్లాలకు అవసరమైన ఏలాటి సహాయాన్నైనా ప్రభుత్వము మంజూరు చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడిక్కడ చెప్పారు.

వరదలకు గురయిన ప్రాంతాలలో రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రస్తుతము పర్యటిస్తున్నారని, వరదబాధితులకు సహాయంచేసే విషయంలో అక్కడికక్కడే నిర్ణయాలు చేసేందుకు శ్రీ రామచంద్రారెడ్డికి అధికార మివ్వబడినదని, వరదబాధితులకు పునరావాసం కల్పించేందుకు అవసరమైన మొత్తాన్ని ఖర్చు చేసేందుకు ప్రభుత్వము వెనుకాడదని ముఖ్యమంత్రి చెప్పారు.

వరదంవల్ల కల్గిన నష్టము విషయమై నివేదికను సమర్పించవలసిందిగా తాను రెవెన్యూ మంత్రిని కోరానని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

రెవిన్యూమంత్రి పర్యటన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, నవంబర్ 6: ఆంధ్రప్రదేశ్ రెవెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నిన్న సాయంత్రం, ఇటీవల అధిక వర్షాల ఫలితంగా తెగిపోయిన దెంకాడ ఆనకట్టను సందర్శించారు.

మంత్రివెంట జిల్లా పరిషత్ అధ్యక్షులు, కలెక్టరు శ్రీ పి. వి. రత్నం, రాష్ట్ర నూనె రింటెండింగ్ ఇంజనీర్ శ్రీ జగన్మోహనరావు చీఫ్ ఇంజనీరు శ్రీ శెట్టిగార్లు ఉన్నారు.

ఈ ఆనకట్ట లుటీపలె నిర్మించిన భాగం 200 అడుగులకుపైగా కొట్టుకపోయింది.

ఆనకట్టవద్దనే, బావులు దెబ్బతిన్నది, లేనిది అంచనా వేయటం సాధ్యపడదని నూనె రింటెండింగ్ ఇంజనీరు చెప్పారు. దెంకాడ ఆనకట్ట క్రింద 5 వేల ఎకరాల భూమి సాగవుతున్నది. ఈనెల రెండో పైటకు దెయ్యి ఎకరాలకు పైగా నీళ్ళు సరఫరా చేయగలమని, ఆనకట్టకు పడినగండిని వచ్చే మూడు మాసాలలో పూర్తిచేయగలమని నూనెరింటెండింగ్ ఇంజనీరు శ్రీ జగన్మోహనరావు హామీ యిచ్చారు. తక్కిన 4 వేల ఎకరాలకు నీళ్ళున్న బావు లున్నవన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుల విజ్ఞప్తిపై, విశాఖపట్నంలో పారిశ్రామిక ప్రాంతాల నూనె శుద్ధి కర్మాగారం ప్రాంతం, పోర్టు ప్రాంతాల ముంపుకు ప్రధాన కారణములైన మేహాద్రిగెడ్డ, నీరవగెడ్డ ప్రవాహాల మళ్లింపు ఆ జలాల వినియోగానికి ఒక పథకాన్ని ఆలోచించవలసిందిగా రెవెన్యూమంత్రి పి. డబ్ల్యు. డి. అధికారులను ఆదేశించారు. పి. డబ్ల్యు. డి అధికారులే ఈ పథకంను అమలుజరుపగలరని తెలిసింది.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఎలమంచిలికి కారులో వెళ్ళుతూ లోడ్డు కిరుప్రక్కగల పైర్లకు ఎంత నష్టం సంభవించిందీ చూచారు. శ్రీయులు మిమ్మల సూర్యనారాయణ, ఎం. పి. వి. సన్యాసినాయుడు (ఎం. ఎల్. ఏ), పి. వి. రమణ (ఎం. ఎల్. ఏ

రోజాపుష్ప లేహ్యము

అతీసారం, గర్భవాతం, మలబద్ధకం, హరించి చక్కగా విరోచనము తీర్థశక్తిని కలిగించును. 15 ము॥ డబ్బీ రు 1-4-0 పోస్టేజీ రు 1-1-0 మా వ్యాపారులను, కాంట్రాక్టు ఉచితం. శ్రీ. శ్రీ. పీ. ఆండు కో., ఆయుర్వేద సమాజం, పెరిదెపి, నెల్లూరు జిల్లా.

హైదరాబాద్, రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, తిరుపతి, వేలూరు, మదనపల్లి, బెంగుళూరు, మద్రాసు పిలుపునందుకొని రాక! (ఈ నెలనుండి తిరుపతికి వస్తారు. 14 వ తేదీ మద్రాసు రాగలరు. ఈ మార్పులు గమనించండి.)



మీ జబ్బులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతితో సంప్రదించండి.

1. హైదరాబాదు: ప్రతినెల 11 వ తేదీ (ఉ. 10 నుండి సా. 4 వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోఠీ రోడ్, ఫోన్: 3340.

2. రాజమండ్రి: ప్రతినెల 12 వ తేదీ (ఉ. 11 నుండి సా. 3-00 వరకు) శాంతినివాస్. ఫోన్: 22—ఏ.

3. విజయవాడ: ప్రతినెల 13 వ తేదీ ఉ. 7—30 నుండి మ. 12—30. సా. 4 నుండి 7—00 గం.ల వరకు వెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్: 286

4. నెల్లూరు: ప్రతినెల 14 వ తేదీ (ఉ. 7—30 నుండి మ. 12—30 గం) హోటల్ అజంతా, ట్రంక్‌రోడ్, ఫోన్: 100.

5. తిరుపతి: ప్రతినెల 14 వ తేదీ సా. 4 నుండి 6—00 వెంకటేశ్వర భవన్, జి. కార్ వీధి.

6. వేలూరు: ప్రతినెల 15 వ తేదీ (ఉ. 10—00 నుండి మ. 1-30 వరకు) అజిజ్ మేన్‌షన్స్, మున్నాంబుకారవీధి, ఫోన్: 123.

7. మదనపల్లి: ప్రతినెల 15 వ తేదీ (సా॥ 4-00 నుండి సా॥ 6-30 వరకు) అశోక్ హోటల్.

8. బెంగుళూరు: ప్రతినెల 16 వ తేదీ (ఉ. 7—30 నుండి 12—30. సా. 4 నుండి 7—00 వరకు) 27 తేదీ (ఉ. 8—30 నుండి సా. 6) మద్రాసు ఉడ్‌లాండ్స్ హోటల్ నెం. 5, సంపంగిటాంక్‌రోడ్, ఫోన్: 2161.

9. మద్రాసు: ప్రతినెల 28 వ తేదీ (ఉ. 7—30 నుండి మ. 1—00 వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డు ఎలియట్స్‌రోడ్, మైలాపూరు, ఫోన్: 86461.

వేలు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు. క్రింది వ్యాధులకు వీరి విలువైన వైద్య సలహా పొందుటకు పై వేళలను గుర్తించుడు. మూలశంఖ, గుండెజబ్బు, మతిభ్రమ, అజీర్ణవ్యాధులు. శ్వేతకుష్ఠు, నరముల బలహీనత, బోదకాలు, భగందరం, ఉబ్బసం, మూత్ర, అతిమూత్రం, వాతరోగము, లక్షణాలు, మరియు ఇతర ప్రమాదకరమైన వ్యాధులకు మందులకొరకు చూడండి

Ratna Kalpa Pharmacy, Jullundur City, India.

జాతీయ రక్షణ మండలి ఏర్పాటు

రాజాజీ సంతోషం

మద్రాస్, నవం 5: సలహా ఇచ్చే నిమిత్తము జనరల్ కె. ఎస్. తిమ్మయ్య జనరల్ ఎస్. పి. ధారాట్‌లను ఆహ్వానించినందుకుగాను జాతీయ రక్షణ మండలి ఏర్పాటుగూర్చి ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, రాజగోపాలాచారి సంతోషము ప్రకటించారు. వారిద్దరిని ఆహ్వానించి పట్టు వచ్చిన వార్తలు యథార్థమనే భావిస్తున్నామన్నారు.

నవంబరు 6, 7 తేదీలలో జరుగనున్న స్వతంత్రపార్టీ కేంద్రసంఘం సమావేశములో పాలు పంచుకుంటానని శ్రీ రాజగోపాలాచారి ఇవాళ సాయంత్రము బయలుదేరి ఢిల్లీ వెళ్లారు.

జాతీయరక్షణమండలి నిర్మాణము సందర్భమున భారత ప్రభుత్వము మీ సహకారమును అర్థించిందా అనగా 'వారే అడిగాలి' అని రాజాజీ అన్నారు.

మరో ప్రశ్నకు సమాధానముగా ఇన్నూ చైనా దురాక్రమణను ఎదుర్కొనే విషయమై 'ఎప్పటికప్పుడు బహిరంగముగానే సలహాఇస్తూ వున్నాను" అని శ్రీ రాజగోపాలాచారి చెప్పారు.

పేషరతుగా పోరాటమును విరమించి రాయబారాలు సాగించాలని 'ప్రవదా' పత్రిక సంపాదకీయంగూర్చి అడుగగా ఆ విషయమై విమర్శించదలచలేదనీ అయినా 'ఏదో ఒక రష్యన్ పత్రిక అభిప్రాయంతో మనకు సంబంధము లేదని' అన్నారు.

కమ్యూనిస్టుపార్టీని నిషేధించాలి

హిందూమహాసభ కోర్కె

కలకత్తా, నవంబరు 4: విదేశీ రాజ్యాలతో రాజ్యాంగ స్నేహసంబంధాలు కలిగియున్నందున భారత కమ్యూనిస్టు పక్షంపై అంక్ష విధించాలని కోరుతూ హిందూమహాసభ ఏర్పాటుచేసిన బహిరంగసభ తీర్మానించింది.

రక్షణమంత్రిగా శ్రీ కృష్ణమీనన్ కనబరచిన అశ్రద్ధ, ప్రస్తుతి తిలదృష్ట్యా వారిని మంత్రిమండలినుండి తొలగించాలని కోరుతూ సభ మరొక తీర్మానం చేసింది.

సైప్రస్ అధ్యక్షుడు శ్రీ మకారియోస్‌కు మద్రాసు గవర్నర్ రాజభవన్‌లో విందుచేసినప్పుడు కుమారి సుచరిత (డా॥ రత్నవేలుసుబ్రహ్మణ్యం కుమార్తె) నృత్యంచేశారు. ఆ సందర్భంలో శ్రీ మకారియోస్ కుమారి సుచరితను అభినందించినప్పుడు తీసినచిత్రం ఇది.

ప్రధానమంత్రి అధ్యక్షతను 30 మందితో రక్షణమండలి ఏర్పాటు

మాజీసేనానులకు స్థానం: శాస్త్రవిషయాలలో సలహాదారుగా డా॥ భగవంతం

న్యూఢిల్లీ, నవంబరు 6:

ప్రస్తుత అసాధారణపరిస్థితిని వ్యవహరించేనిమిత్తం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అధ్యక్షులుగా 30 మంది సభ్యులుగల జాతీయ రక్షణమండలి ఏర్పాటైంది.

ఉన్నతాధికార సమన్వితమైన ఈ మండలి దేశరక్షణకు ప్రత్యేకంగానూ, లేదా పరోక్షంగానూ సంబంధించిన విషయాల్లో కేంద్ర ప్రభుత్వానికి సలహా సంఘంగా పనిచేస్తుంది.

ఈ మండలిలో కేంద్ర మంత్రివర్గం తాలూకు అత్యవసర వ్యవహారాల పరిశీలక సంఘ సభ్యులు, మదరాసు, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రులు, త్రివిధదళాధిపతులు, మాజీ పదాతి బలాధిపతులు జనరల్ రాజేంద్రసింగ్‌జీ, జనరల్ తిమ్మయ్య, వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి, జనరల్ యస్. పి. పి. తోరట్ లు ఉన్నారు.

అధికారపక్షీయులు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య, పి. యస్. పి. నాయకుడు శ్రీ అశోక్ మెహతా, శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ ఖందూభాయ్ దేశాయ్, శ్రీ జనరల్ తాత్, పాటియాలా మహారాజా, కేంద్ర మంత్రివర్గ మాజీ కార్యదర్శి శ్రీ యస్. ఆర్. పిళ్లై; అధికారులలో ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ కాబినెట్ కార్యదర్శి శ్రీ యస్. యస్. ధేరా రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పి. ఫుల్లారెడ్డి, విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయసంఘం అధ్యక్షుడు డా. డి. యస్. కొఠారి, రక్షణ విషయాలకు సంబంధించిన శాస్త్రీయ సలహాదారుడు డా. నూరి భగవంతం ఉన్నారు.

జాతీయరక్షణకు సంబంధించిన విషయాలమీద ప్రభుత్వానికి సలహాయివ్వటంతోపాటు దురాక్రమణదాగణ్ణి ప్రతిఘటించటంలో ప్రజల యిచ్ఛాశక్తిని పటిష్టంచేసే పద్ధతి పంథాలో నడిపించటానికి యీ మండలి సహాయపడుతుంది. జాతీయరక్షణలో ప్రజలు ఏకీభావంగా పాలు పంచుకునేటట్లు యీ మండలి సూచిస్తుంది.

జాతీయరక్షణ మండలి సభ్యులు: ప్రధానమంత్రి (అధ్యక్షుడు) శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, గుల్జారీలాల్ నందా, టి. టి. కృష్ణమాచారి, లాల్ బహదూర్ శాస్త్రి, వి. కె. కృష్ణమీనన్, జమ్మూ కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్, మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, పదాతి బలాల అధిపతి జనరల్ పి. యస్. థాపర్, నౌకాబలాధిపతి వైస్ అడ్మిరల్ బి. యస్. సోమన్, వైమానిక బలాధిపతి ఎయిర్ మార్షల్ ఎ. యమ్. ఇంజనీర్, జనరల్ రాజేంద్రసింగ్‌జీ, జనరల్ కె. యస్. తిమ్మయ్య, వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి, లెఫ్టినెంట్ జనరల్ యస్. పి. పి. తోరట్ డి. పంజీ వయ్య, అశోక్ మెహతా, శ్రీమతి ఇందిరాగాంధీ, ఖందూభాయ్ దేశాయ్, జనరల్ చౌధరి, తాత్, పాటియాలా మహారాజా, యస్. ఆర్. పిళ్లై, ఆర్. కె. నెహ్రూ, యస్. యస్. ధేరా, పి. ఫుల్లారెడ్డి, డా॥ డి. యస్. కొఠారి, డా॥ యస్. భగవంతం.

ఈ మండలి నిర్వహించవలసిన విధులు:

1. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి జాతీయ రక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేయటం జాతీయ రక్షణకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వానికి సలహా యివ్వటం.

2. దురాక్రమణదారును ప్రతిఘటించటానికి ప్రజలు యిచ్ఛాశక్తిని పటిష్టం చేసే పద్ధతి పంథాలో నడిపించటం.

3. జాతీయ రక్షణకు ప్రజలనువినియోగించటంలో అవసరమైన చర్యలను కేంద్ర ప్రభుత్వానికి సూచించటం.

4. దురాక్రమణదారునిపై పోరాటం సాగించటానికి సహాయపడగల యితర విషయాలను గురించి ప్రభుత్వానికి సలహా యివ్వటం.

పైన చెప్పిన అయిదుగురు ముఖ్యమంత్రులేకాకుండా యితర ముఖ్యమంత్రులుగూడా మండలి సమావేశకరణంలో ఢిల్లీలో ఉండటం తటస్థిస్తే సమావేశాలకు హాజరవుతారు.

పార్టీ అధిష్ఠానవర్గంనుంచి సుందరయ్య నిష్క్రమణ

కమ్యూనిస్టుపార్టీలో లుకలుకలు: పదవి విరమించడానికి నంబూద్రి యత్నం

న్యూఢిల్లీ, నవంబర్ 6: భారత కమ్యూనిస్టు నాయకులలో ప్రముఖులైన శ్రీయుతులు పుచ్చలపల్లి సుందరయ్య, జ్యోతిబాసు, హరికిషన్‌సింగ్ సుర్జీత్‌లు పార్టీ అధిష్ఠాన వర్గంలో సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు అతి విశ్వాసనీయంగా తెలియవచ్చింది.

ఇటీవల ఇక్కడ జరిగిన జాతీయ సమితి సమావేశంలో ఈ "ముగ్గురు మిత్రులు" రాజీనామాలు అందజేశారని, అవి ఆమోదింపబడినవని కూడా రూఢిగా తెలియవచ్చింది.

రాజీనామాలపై లాంఛన ప్రాయమైన ప్రకటనను, రాజీనామాల ఆమోదంపై ప్రకటనను పట్టివుంచి, పార్టీ యూనిట్‌లకు మాత్రం సంగతులు తెల్పుతున్నారు.

కొంతకాలంవరకు వీరి స్థానంలో అధిష్ఠానవర్గంలో మరెవ్వరినీ తీసుకొనబోరని, తత్కారణంగా అధిష్ఠానవర్గం షష్ఠి సభ్యత్వ సమితి అవుతుందని అనుకొంటున్నారు. మిగిలిన సభ్యులు పేర్లివి:

శ్రీయుతులు యస్. ఏ. డాంగే (అధ్యక్షుడు), బద్. ఏ. అహమ్మద్. ఇ. ఎమ్. యస్. నంబూద్రిపాద్, ఎమ్ యస్. గోవిందన్ నాయర్, భూపేష్ గుప్త, యోగేంద్ర శర్మ.

నంబూద్రిపాద్ నిష్క్రమణ యత్నం

మధ్యేమార్గం అనుసరించే వర్గానికి చెందిన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆ. ఎమ్ ఎస్. నంబూద్రిపాద్ తమ పదవి విరమణ చేయాలనుకొంటున్నట్లు సూచించారని తెలియవచ్చింది.

పార్టీ కారణాలవల్ల నేమి, ఆయన యెడల కల గౌరవ ప్రపత్తుల దృష్ట్యా నేమి ఆయనను ప్రస్తుతానికి ఆ పదవిలో నే వుండవలసిందని కోరినారట.

ఈ విపత్కర సమయంలో పార్టీకి మార్గదర్శకత్వం వహించేందుకు అధ్యక్షుడు శ్రీ డాంగేకు విశేషాధికారాలు యివ్వడానికి నిర్ణయమైనదట.

పార్టీ కార్యక్రమ నిర్వహణకు సంబంధించినంతవరకు అధిష్ఠానవర్గం ఆధ్వితీయమైనది.

శ్రీ నంబూద్రిపాద్, శ్రీ భూపేష్ గుప్త తిప్పితే తిక్కిన వలుసరు కొంతవరకు మితవాదులు పైనిద్దరు, చైనాను దురాక్రమణ దేశంగా పేర్కొంటూ తీర్మానాన్ని బలపరిచారు. భారత ప్రభుత్వం తీసుకొనగల రక్షణచర్యలను సయితం వారు బలపరచారు.

దేశవిదేశీ విధానాలు మారితేనే విజయం

చైనా ప్రమాదంపై స్వతంత్ర పార్టీ పార్లమెంటరీ బోర్డు తీర్మానం

న్యూఢిల్లీ, నవంబర్ 6: చైనా నుంచి ఏర్పడిన ఘోర ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి బలీయమైన సైనిక, రాజకీయ, అంతర్జాతీయ విధానాలను ఎన్నుకొని స్థిర సంకల్పంతోను, ఏకైక లక్ష్యంతోను వాటిని అనుసరించాలని స్వతంత్రపార్టీ పార్లమెంటరీ బోర్డు నే డిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

రక్షణశాఖకు సహాయపడేందుకై ప్రస్తుతపు, మాజీ సేనానులతో ఒక సమితిని ఏర్పాటుచెయ్యదగునని పార్లమెంటరీబోర్డు సమావేశాంతరం వెలువడిన ప్రకటనలో పేర్కొనబడింది.

పంచవర్ష ప్రణాళిక: విజయ ప్రణాళిక

తృతీయ పంచవర్ష ప్రణాళిక రక్షణ కార్యనిర్వహణకు ఉపయుక్తం కాగల విజయ ప్రణాళికగా మారకలేనని, అత్యవసర పరిస్థితి వున్నంతకాలమూ, పని చేసేందుకై పన్నులశాఖను ఏర్పాటు చేయాలని, దానికి వోటిశాఖలకంటె విశేషాధికారాలు వుండాలని బోర్డు సూచించింది.

కమ్యూనిస్టు రాజ్యం గుండెపై కుంపటిగా దాపురించినప్పుడు తాటస్థ్యమంటూ కూర్చోవడం అవివేకమంటూ ప్రస్తుత విషమస్థితిని ఎదుర్కొనగల విధంగా విదేశీయవిధిని తీర్చిదిద్దాలని సూచించింది.

పాకిస్తాన్‌తో మైత్రికి తొందర

పాకిస్తానుతో మరింత మైత్రికి అతి శీఘ్రకృషి జరగాలని కోరింది.

సమష్టిరక్షణ నిర్మాణానికి సహకరించగలదని రెండేళ్ళక్రితం పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చేసిన ప్రతిపాదనకు ఇప్పుడైనా జీవమివ్వాలని, విషమ పరిస్థితి వున్నంతకాలము ప్రస్తుత వివాదాలను స్తబ్ధంచేసేందుకు ఉభయ దేశాలు ఒప్పందం చేసుకోవాలని సూచించింది.

భారత పరిపాలకులలో అద్వితీయ విశ్వాసంగా పోరాడుచున్న భారతీయ సైనికులకు అత్యుత్తమ ఆయుధాలు ఇతర సామగ్రి అందజేయాలని, ప్రపంచంలోని మిత్రరాజ్యాలన్నింటికంటె మంచి విమానాలను తెప్పించి వారికి సహాయంగా వినియోగించాలని సూచించింది.

నేపాల్‌తో తిరిగి మైత్రీ సంబంధాలు నెరపుకోవాలని కోరింది.

భారతదేశ సరిహద్దులలో, ఉదారంగా సహాయంచేసున్న అమెరికా, బ్రిటన్, కెనడా తదితర దేశాలకు కృతజ్ఞత తెల్పింది.

దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించినంత మాత్రాన పార్లమెంటరీ ప్రభుత్వానికి స్వస్తి చెప్పరాదని, అవసరమైనప్పుడల్లా ప్రతిపక్షాలు స్వేచ్ఛగా విమర్శలుచేస్తూ వుండవలసిందేనని పేర్కొన్నది. ప్రాథమికపు హక్కులను హరించుకుంటి రద్దు చెయ్యరాదని హెచ్చరించింది.

సమితికి ఫిర్యాదు

చైనా దురాక్రమణపై ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చెయ్యాలంటూ ప్రపంచసంస్థ సహాయం, ప్రపంచ ప్రజాబలం భారత సంపాదించుకొనేందుకు ఇది అవసరమన్నది.

బోర్డు సమావేశంలో క్రింది వారు పాల్గొన్నారు.

శ్రీయుతులు చక్రవర్తి రాజగోపాలాచారి, ఎన్. జి. రంగా, కె. ఎమ్. మున్షీ, ఎమ్. ఆర్. మసాని, ఆర్. ఎన్. సింగ్ దేవ, దుంగార్పూర్ మహారావల్, రాఘవేంద్ర ప్రతాప్‌సింగ్, భిలాభాయి పటేల్, దయాభాయి పటేల్, ఎస్. కె. డి. పాలివాల్.

హెడన్‌సా

మూలవ్యాధుల నుండి త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది

హెడన్‌సా లో స్పర్శజ్ఞానము పోగొట్టు మందులేవి లేవు—బట్టలకు మరకకాదు.

DZ-1285 TG

మన సరిహద్దుల రక్షణ

పర్వతాగ్రాంపై లోగడ మానవులు ప్రవేశించడానికి ఎంత మాత్రం వీలుగాని ప్రాంతాలలో కూడా ప్రాచీనమైన, మహోన్నతమైన మన మాతృదేశ సరిహద్దుల రక్షణకుగాను సైనికదళాలు వెళ్ళడానికి వీలుగా రోడ్లు నిర్మించబడుతున్నవి.

జీవనాడులనదగిన, అతి ముఖ్యమైన ఈ రహదారులు సరిహద్దుల రక్షణకు అత్యవసరమైనవి. వీటి నిర్మాణంలో ముఖ్యంగా వినియోగించబడుతున్నది సిమెంట్.

ఈ రహదారుల నిర్మాణం అతి శ్రేష్ఠం కనుక ఇంజనీరు మేలి రకమైన వస్తువులను మాత్రమే వాడుతున్నారు.

మేలిరకం కట్టడాల నిర్మాణానికి మేలిరకపు వస్తువులను ఎన్నుకొనేటప్పుడు శరుచు డాల్మియా సిమెంట్‌ను మాత్రమే ఎన్నుకుంటారు.

డాల్మియా సిమెంటు (భారత్) లిమిటెడ్

డాల్మియాపురం (మద్రాసు స్టేట్)

హెడ్ ఆఫీసు: 4, సింథియా హౌస్, న్యూఢిల్లీ-1.

DALMIA ENTERPRISES

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, తెనాలితాలూకా, పెనుమర్రు పంచాయతీ ప్రదేశములో యీక్రింద కనుపరచిన పనులు చేయుటకు కంట్రాక్టుదారులు తేదీ 15-11-62 సా॥ 2 గంటలకు యీక్రింద సంతకము చేసినవారికి టెండరులు పంపకొనవలెను. అలోజు సా॥ 3 గంటలకు హాజరు అయిన టెండరుదారుల సమక్షములో టెండరులు తెరువబడును. టెండరుతో యీ క్రింద కనుపరచిన ధరావతు సొమ్మును పంచాయతీకి చెల్లించి రసీదు జతపరచవలయును. టెండరు వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

క్ర॥సం.	పని వివరములు	ఎస్టిమేటు రు.	డిపాజిట్టు రు.
1.	పెనుమర్రు పంచాయతీ లిమిట్సులోనున్న రాతికంపాదు గోడ్డుకు 3 ఫర్లాంగులు మెటలు వేయుట.	3,900/-	195/-
2.	పెనుమర్రు రామాలయము దగ్గరనుండి పెనుమర్రి కొల్వవరకు రబ్బీషు వేయుట	2,300/-	115/-
3.	పెనిగళ్ల వారి బజారునుండి రాతికంపాదు గోడ్డులో కలియువరకు మెటలు వేయుట	1,100/-	55/-

మన్నె రాఘవయ్య, ప్రెసిడెంటు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డామ్)

టెండరు నోటీసు నెం. 21/TS/CCII/ తేది 30-10-62

ఆంధ్రప్రదేశ్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, కేంద్రప్రభుత్వము లేక ఏ రాష్ట్రప్రభుత్వమువలనైనను నైందిన రిజిస్టర్డు (ఎ & బి) తెరగతి కంట్రాక్టర్లవద్దనుండి యీ దిగువ పనులకు సీలువేయబడిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బిల్డింగ్స్&రోడ్స్ డివిజను, నాగార్జున సాగర్ డామ్, విజయపురి దక్షిణం, మిరియాలగూడెం తాలూకా, నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచేత 1-12-62 వ తేదీ సా॥ 4 గంటలవరకు, కోరబడుచున్నవి. వానిని అదేరోజు సా॥ 4-15 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూళ్లు, మరియు ఇతర డాకుమెంట్లు ఆఫీసులో పనిచేయు కాలములో ప్రతి పెట్టునకు ఈ క్రింద 6-వ కాలములో తెలిపినవిధముగా సొమ్మును 15-11-62 నుండి 30-11-62 తేదీవరకు చెల్లించి పొందవచ్చు.

క్ర॥సం.	పని పేరు	డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టు సొమ్ము	పూర్తి చేయవలసిన కాలం	కంట్రాక్టు స్వభావం	సేల్సుటాక్సుతో ప్రతి పెట్టు ఖరీదు
1.	2.	3.	4.	5.	6.
1.	పెలాన్ కాలనీలోని 'ఎ' జోనుయందు 'ఎ' టైపులో ఒకటి; 'బి' టైపులో అయిదు; అభివృద్ధి పర్చిన 'బి2' టైపులో ఎనిమిది నివాసగృహాలు కట్టుట	రు. 1,155	6 నెలలు	లంప్‌సమ్	రు. న. పై 2-04
2.	పెలాన్ కాలనీలోని 'బి' జోనుయందు 'బి2' టైపులో 48 నివాస గృహములు కట్టుట	2,550	6 నెలలు	లంప్‌సమ్	10-20
3.	పెలాన్ కాలనీలో 'సి' జోనుయందు 'బి2' టైపులో 46 నివాస గృహములు కట్టుట	2,444	6 నెలలు	లంప్‌సమ్	5-10

క॥ స్ట్రక్చరల్ వర్కిల్-II, ఎన్. ఎస్. డాం. } సం॥ సి. దొరైస్వామి, 30/X, సూపరింటెండింగ్ ఇంజనీర్



రోజులు మారిపోయాయి

1925 లో ప్రొఫెసర్ రమునాథ్ ధోండో కర్వే కుటుంబ నియంత్రణావశ్యకతను గురించి ప్రచారం చేశారు.

అప్పుడాయన విల్సన్ కళాశాలలో గణిత శాస్త్రములో ప్రొఫెసరుగా పనిచేస్తూవుండేవారు. ఆయన అభిప్రాయాలను అనేకమంది తీవ్రంగా విమర్శించారు; కళాశాల అధికారులు ఆయనను సంఘాన నిరోధానికి అనుకూలముగా ప్రచారం చేయరాదని నిషేధించారు. దాని ఫలితముగా ఆయన తన పదవికి రాజీనామా ఇవ్వవలసి వచ్చింది.

1950 నుండి 1962 వరకూ కుటుంబ నియంత్రణముపై ప్రజాభిప్రాయాన్ని సుమారు 27 పర్యాయములు సేకరించారు. దీనినిబట్టి కుటుంబ నియంత్రణముపై సాంఘికముగానూ, మత విషయికముగానూ సంపటిత వ్యతిరేక భావం లేదనీ, 35 సంవత్సరాలకు మించిన వయస్సు కల స్త్రీలలో నూటికి 70 మంది కుటుంబ నియంత్రణానికి సుముఖులుగా వున్నారనీ తేలింది.

ఆరోగ్యానికీ - ఆనందానికీ

కుటుంబ నియంత్రణం

మీకు సమీపంలోవున్న, ప్రభుత్వ పరిగణన పొందిన

కుటుంబ నియంత్రణ కేంద్రానికి వెళ్ళి సలహా పొందండి

DA 62/494

పంచాంగం

శ్రీ శుభకృతు సం॥ కార్తీక శు॥ ఏకాదశి గురువారం

1962 సం॥ నవంబరు 8 గురువారం శు॥ ఏకాదశి సా. 5-21. పూర్వాభాద్ర వ. 3-50; వర్జ్యం రా. 12-27 ల 1-53 కు.

శు॥ ఏకాదశి నవంబరు 9 శుక్రవారం శు॥ ద్వాదశి వ. 2-28; ఉత్తరాభాద్ర వ. 1 23; వర్జ్యం రా. 12-1 ల 1-26 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొపరించిన
పరవర యప్రియము తన మనంబున కగు దా
పొరుంబకు వని సేయనిరుకి
పరకాయజాము పరమదర్మపథముల తెల్లన్.
(మహాభారతము)

రక్షణ మండలి

చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన అసాధారణపరిస్థితి నెదుర్కొడానికి భారతప్రభుత్వం ప్రధాన మంత్రి అధ్యక్షతన 30 మంది సభ్యులతో జాతీయ రక్షణ మండలి నేర్పాటుచేసింది. ప్రత్యక్షంగాను, పరోక్షంగాను దేశ రక్షణకు సంబంధించిన విషయాలలో ప్రభుత్వానికి సలహా లివ్వడము, దురాక్రమణ నెదుర్కొనడంలో జాతిని సమాయత్తంచేయడము, దేశరక్షణ కార్యకలాపాలలో ప్రజలను ఏకత్రంగా ఉపయోగించవలసిన [illegible] కేంద్ర పౌరసంఘానికి [illegible] ఈమండలి ప్రధాన [illegible] కర్తవ్యమైన నిర్ణయాలు [illegible] అధికారం దీనికి [illegible] ఒక వేళ ఉన్నా ఆ నిర్ణయాలను [illegible] కేంద్రప్రభుత్వం [illegible] పరిశీలించవచ్చునేగాని [illegible] అమలుజరపాలనిలేదు.

ఇది అధికార, అనధికార సభ్యులతోకూడిన మండలి. ప్రభుత్వంతరఫున అసాధారణ పరిస్థితికి సంబంధించిన మంత్రివర్గ ఉపసంఘము, కొందరు ముఖ్య మంత్రులు, త్రివిధ సేనాపతులు, రక్షణశాఖ కార్యదర్శి, మంత్రివర్గ కార్యదర్శి, మాజీ సేనానులు (శ్రీ కరియప్పను ఎందుకు వదలివేశారో దురూహ్యం) రక్షణశాస్త్ర పరిశోధన సలహాదారు డా॥ సూరి భగవంతం ఉన్నారు. అనధికార ప్రతినిధులుగా దామోదరం సంజీవయ్య, శ్రీమతి ఇందిరాగాంధి, నవల్ తాతా, డి. ఎస్. కొఠారి ప్రభృతులకు ఇందులో స్థానం కల్పించారు. ఏవో కొన్నివర్గాలను దృష్టిలో పెట్టుకొని, ఆయావర్గాలకు చెందినవారిని ప్రభుత్వం ఇందులో సభ్యులుగా వేసిందే గాని అన్ని రాజకీయపక్షాలకు స్థానం ఇచ్చి, సంపూర్ణ ప్రజా ప్రాతినిధ్యంకల మండలిగా ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఉద్దేశించలేదు. నిజానికి ఇటువంటిసంస్థలో రాజకీయపార్టీలకు ప్రాతినిధ్యం ఇచ్చి, వాదప్రతివాదాలకు వేదికగా తయారు చేయడంకూడా మంచిదికాదు. కనుక ఈ మండలిలో స్థానమివ్వలేదని కమ్యూనిస్టులుగాని ఇతర పార్టీలవారుగాని బాధపడాల్సిన పనిలేదు. దేశరక్షణకృషికి మనస్ఫూర్తిగా తోడ్పడాలనుకుంటే, రాష్ట్రస్థాయిలోనూ, కేంద్రస్థాయిలోనూ అనేక సంఘాలున్నవి. వాటిద్వారా కృషి చేయవచ్చు. కాని మిగతా పార్టీలు, ముఖ్యంగా కమ్యూ [illegible] పరిశ్రమలలో, రక్షణ కర్మాగారాలలో ఉత్పత్తి అభివృద్ధికి సహకరించక విద్రోహానికి పాల్పడే అవకాశం లేకపోలేదు; కనుక ఒకకంట కనిపెట్టిఉండడం అవసరం.

ఈ మండలిలో మాజీ సేనానులను నియమించడంలో ఉద్దేశ్యము, రక్షణకార్యక్రమాల విషయంలో వారి అనుభవాలను ఉపయోగించుకోవచ్చునని. అయితే ఇందుకు ఈ మండలి తగినవోటు కాదు. రక్షణ వ్యూహాల నేవిధంగాపన్నాలో, శత్రువునెలా దెబ్బతీయాలో, అందుకు చేయవలసిన ఏర్పాట్లేమిటో ఈ మాజీసేనానులు, అధికార, అనధికార సభ్యులు గల ఇలాంటి మండలిలో వివరించే అవకాశం ఉండదు; అలా వివరించడం, మన రహస్యాలను శత్రువుకు బహిర్గతం చేసుకోవడమే అవుతుంది. రక్షణ విషయంలో ఈ మాజీసేనానులు అనుభవాన్ని పూర్తిగా పొందాలంటే, మంత్రివర్గరక్షణ ఉపసంఘానికి, లేదా మంత్రివర్గానికి వీరిని సలహాలిచ్చే ఉపసంఘంగా నియమించడం ఉచితంగా ఉండేది. ప్రమాదం ముంచుకువచ్చిన ఈ సమయంలో ప్రత్యేకంగా 'యుద్ధనిర్వహణ' మండలి చాలా అవసరం. అది ఎంత చిన్నదిగా, పటిష్టంగా ఏర్పాటుచేస్తే అంతమంచిది.

అయితే, ప్రభుత్వ రక్షణ విధానాలను ప్రజలకు వివరించడానికి, ప్రభుత్వ కృషికి తోడ్పడే విధంగా ప్రజలను సమీకరించడానికి జాతీయరక్షణమండలి అవసరం కాదనలేము; ఇంతక్రితమే ఇటువంటిది ఏర్పాటై ఉంటే బాగుండేది. పూర్వం ద్వితీయ ప్రపంచయుద్ధకాలంలో బ్రిటిష్ ప్రభుత్వంకూడా మనదేశంలోకూడా ఇటువంటి మండలిని ఏర్పాటుచేసింది. అయితే అస్వతంత్ర భారత ప్రజలు అది తమయుద్ధం కాదని విశ్వసించడంవల్ల, జాతీయ కాంగ్రెస్ సహకారాన్ని నిరాకరించడంవల్ల, పైగా అది బ్రిటన్‌లో ఏర్పాటైన మండలికి అనుబంధసంస్థ మాత్రమే కావడంవల్ల ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది; ఇది స్వతంత్రభారత ప్రజాయుద్ధం ఈయుద్ధంలో శత్రువు నెదుర్కొడానికి ప్రజలు ముందుకువస్తున్నారు. ఎల్లెడలా సంఘాలుగా ఏర్పడి యుద్ధకృషికి తోడ్పడుతున్నారు. వివిధ ప్రాంతాలలో విడివిడిగా ఈ సంఘాలు సాగించే కృషిని సమన్వయం చేసి ఒక కేంద్రమండలి ఆధ్వర్యాన నడిపించడం ఎంతైనా అవసరం. ఇప్పుడేర్పాటైన ఈ జాతీయమండలి, ముందు ముందు రాష్ట్రపతి అధ్యక్షులుగా ఏర్పాటుకాబోయే ప్రజారక్షణ సంఘం ఇందుకు బాగాతోడ్పడగలవు. ఇలా ఏకోన్ముఖమైన కృషి సాగించినప్పుడే రక్షణోద్యమం పటిష్టమై, శత్రువును జయించగలం.

నవంబరు 8 న ప్రతికూలపక్షాల ప్రదర్శన

కమ్యూనిస్టుల మినహాయింపు

న్యూఢిల్లీ, నవంబర్ 6: కమ్యూనిస్టులు మినహా ప్రతికూలపక్షాలన్నీ చైనా దురాక్రమణను ప్రతిఘటించటంలో ప్రభుత్వంతో తమకానికిగల సామరస్యాన్ని ప్రకటించటానికి నవంబర్ 8 వ తేదీన పార్లమెంటు భవనం ఎదురుగా సమూహ ప్రదర్శన జరుపుతారు.

ఇందులో పాల్గొనే పక్షాలు, జనసంఘ్, పి. ఎస్. పి, స్వతంత్రపక్షం, అకాలీదల్, ఫార్వర్డ్ బ్లాకు, చైనా దురాక్రమణ వ్యతిరేక సంఘం.

"కృష్ణ మీనన్ రాజీనామా చేయాలి"

నెహ్రూకు పార్లమెంటు-కాంగ్రెస్‌పార్టీ సభ్యుల లేఖ: కార్యవర్గం పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 6:

శ్రీకృష్ణమీనన్‌ను ప్రభుత్వంనుంచి తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యవర్గ సభ్యుల్లో అధికసంఖ్యాకులు, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు వ్రాసిన ఒక లేఖను పరిశీలించటంకోసం పార్టీ కార్యవర్గం రేపిక్కడ సమావేశమవుతున్నది.

ఇక విధిమైన అభిప్రాయాన్ని వ్యక్తంచేసే ఎగో అరడజను తీర్మానాలుకూడా రేపుచర్చకు వస్తున్నాయి.

ఈ ప్రతిపాదనను కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కొందరు కేంద్ర మంత్రులుకూడా బలపరుస్తున్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసుపార్టీ సభ్యులు శ్రీ ఆర్. ఖాదిల్కర్ నేడు శ్రీ కృష్ణమీనన్‌ను కలుసుకొని మొత్తం మీద పార్టీలో ఆయనపట్ల గల వైముఖ్యాన్నిబట్టి మంత్రివర్గంనుంచి రాజీనామా యివ్వవలసివచ్చిందిగా కోరారు. ఇది ప్రధానమంత్రి నిర్ణయించవలసిన విషయమని శ్రీ మీనన్, జయపకు జవాబిచ్చినట్లు తెలుస్తున్నది.

దేశరక్షణలో శ్రీ మీనన్‌కు యింకా ఏమాత్రం సంబంధం ఉన్నా, యిప్పుడు జరుగుతున్న యుద్ధకృషి సఫలంకావాలి ఎలుండ గురువారంనాడు ప్రారంభం అవుతున్న పార్లమెంటు సమావేశానికి హాజరయ్యేందుకు రాజధానికి వచ్చిన చాలామంది కాంగ్రెసు సభ్యులు అభిప్రాయ పడుతున్నారు.

రక్షణశాఖలో మునుపటివలె పనియింకా ఉన్నానని శ్రీ మీనన్, యిటీవల లేడ్‌పూర్‌లో చేసిన ప్రకటన వారికి మరింత కోపకారణమైంది. ప్రభుత్వంలోగడచేసిన పొరపాట్లకు, తప్పులకు శ్రీ మీనన్ ఒక్కడే కారణమని, శ్రీ నెహ్రూ చెప్పలేరు. శ్రీ నెహ్రూ అమోదంలేకుండా శ్రీ మీనన్ ఏపనీ చేసిఉండలేరు.

కొందరు కాబినెట్‌మంత్రులు, శ్రీమీనన్‌ను విమర్శించటం శ్రీ నెహ్రూకు సమ్మతంగాలేదు. జరిగిన దానికి కేంద్రమంత్రులందరూ సమానంగా బాధ్యులని ప్రధాన మంత్రి భావిస్తున్నారు. కొన్ని ప్రధాన మైన విషయాలు మంత్రివర్గ పరిశీలన [illegible] దాకా రావలంగువల్ల ఏమి జరుగుతున్నదీ చాలామంది మంత్రులకు తెలియకపోవచ్చు.

ఇదిలా ఉండగా శ్రీ కృష్ణమీనన్, మంత్రివర్గంనుంచి రాజీనామా చేసేమాట అక్టోబరు 30వ, ప్రధానికి ఒక లేఖవ్రాసినట్లు కూడా తెలియివచ్చింది. అంతకు నాలుగురోజుల ముందు శ్రీ మీనన్ ఈ విషయాన్ని ప్రస్తావించిన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సభ్యులు 24 రికీ సమారు 18 మంది దాకా యీలేఖమీద సంతకాలు చేసినట్లు తెలుస్తున్నది. ఈసంతకాలు చేసినవారిలో యిద్దరు ఉపసారథులు శ్రీ హెచ్. కె. మహతాబ్, శ్రీ సురేంద్రమోహన్‌ఘోష్, పార్టీ కార్యదర్శులు ఉన్నట్లు భావిస్తున్నారు.

చైనా దురాక్రమణను ఎదుర్కొనటానికి తెగినంతి సన్నాహం జరగలేదని తమలేఖలో వీరు విమర్శించినట్లు తెలుస్తున్నది. దేశం ముందున్న కర్తవ్యం నుంచి ప్రజలదృష్టిని మళ్లించి వేయగల యీవాదప్రతివాదాలన్నిటికీ స్వస్తి చెప్పటానికి మంత్రివర్గంనుంచి శ్రీ మీనన్‌ను వైదొలగవలసిరావిగా కోరాలని యీ లేఖ సూచిస్తున్నది.

అరబ్ రిపబ్లిక్‌తో సౌదీ తెగతెంపులు

యెమెన్ పరిస్థితి కారణంగా

బీరూట్, నవంబరు 7: అరబ్ రిపబ్లిక్‌తో రాయబారి సంబంధాలు తెగతెంపులు చేసుకోడానికి సౌదీఅరేబియా నిశ్చయించుకున్నది.

యెమెన్‌లో విప్లవ ప్రభుత్వానికి శ్రీ నాసర్ మద్దత్ ఇస్తూ వుండటమే ఇందుకు కారణం అని తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూకు శ్రీ అబ్దుల్లా లేఖ

న్యూఢిల్లీ, నవంబరు 6: శ్రీ షేక్ అబ్దుల్లా లేఖ నేడు ప్రధాని శ్రీ నెహ్రూకు అందజేయబడింది. కాశ్మీర్ మాజీ అధికార ప్రధానమంత్రి శ్రీ క్వాజా ముబారక్ షా ఈ లేఖను స్వయంగా ప్రధానికి అందజేశారు. శ్రీ అబ్దుల్లా జైలునుండి సీనియర్ నేతలను పంపారని అందులో వున్న విషయాలేమిటో తమకు తెలియవని వారు పత్రికా ప్రతినిధులకు చెప్పడి చేశారు.

టాంగనీకా అధ్యక్షుడుగా డా॥ నైరేరే ఎన్నిక

దారుస్సలాం, నవంబరు 6: టాంగనీకా అధ్యక్షుడుగా డా॥ జూలియస్ నైరేరే ఎన్నిక అయినారు.

పెండి, బంగారం ధరలు ఇంకా పడిపోతున్న సూచన

వాటాలధరలపట్లఆందోళనతగదని ప్రభుత్వ విజ్ఞప్తి

బొంబాయి, నవంబరు 6: బంగారం ధర నేడుకూడా పడిపోయింది. ఇటీవలి సంవత్సరాలలో ఇంతతక్కువకు ఎన్నడూ వచ్చివుండలేదు. నిన్న: ఇవ్వాళ్ళ, వ్యాపారంకూడా మందగించింది.

బులియన్ ఎక్స్ఛేంజి ఈ రెండు రోజులు ప్రత్యేకమైన "క్లియరింగ్" ఏర్పాటు చేసింది.

శనివారం సాయంత్రం 10 గ్రాముల బంగారం ధర రు 121.50 వుండగా సోమవారం వాటికి రు 109.75 కు, ఇవ్వాళ్ళ రు 102.75 కు, పడిపోయింది. నిన్నటి ధర రు 120.75 నుంచి రు 104.50 లకు, సవరను వెల రు 96 నుంచి రు 81 లకు పడిపోయాయి. అలాగే వెండి కూడా రు 224.85 నుంచి రు 219 లకు, "స్పాట్" రకం అయితే రు 224.10 నుంచి రు 218 లకు (కిలోగ్రాం) పడిపోయింది.

కలకత్తాలోకూడా బంగారం ధరలు రు 142.45 నుంచి రు 126 లకు మొదటిరోజే పడిపోయింది. ఇవ్వాళ్ళ రు 123 లకు దిగింది. వెండికూడా కిగ్రా. 223.30 నుంచి, రు 217.80 లకు మొదటిరోజు పడిపోయింది. ఇవాళ 217.50 లకు దిగింది. సవరను ధరకూడా 98.50 నుంచి రు 90 లకు పడిపోయింది.

పేరీ మార్కెట్ల గురించి ఆందోళన చెందవలదని ఉత్సాహంచేశాము, కాంక్షిస్తాము, వుండాలని భారతప్రభుత్వం నేడు పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదారులకు, ఒక విజ్ఞప్తి చేసింది. విదేశీ దురాక్రమణ, దేశ ఆర్థిక వ్యవస్థలో నర్దుబాట్లు మూలంగా వాటాల ధరలు కొద్ది వారాలపాటు తగ్గినా, అనవసర ఆందోళన తగదని ఆర్థికశాఖ ప్రకటించింది. గత వారంలో మాసబడిన ఈక్విటీధరలు 1960 లో అనేక సందర్భాలలో వుండినధరతో పోల్చవచ్చునని బినుకటి ధరలు చూడగా విదితమవుతోందని ప్రకటనలో పేర్కొన్నది. స్పెక్యులేటర్లు ఈ సమయంలో డబ్బు చేసుకుందామని ఆశపడవచ్చుగాని, పెరలయిన పెట్టుబడిదారులు తమ వాటాలజోలియంలో భయపడనవసరంలేదని సూచించింది. దేశ పారిశ్రామికాభివృద్ధి గురించి దూరం ఆలోచించలవారు ఎంటూర శ్రీ మీనన్‌కు అత్యంత సన్నిహితులను భావించబడే కొందరు సీనియర్ మంత్రులు కూడా, శ్రీ మీనన్‌ను బర్తరఫ్ చేయాలని ఈ వారంలో ఆరంభమైన అలబడిలో భాగస్వాములుగా ఉన్నారు. సహచర్యర్తో రక్షణకు అనుగ్రహ్యమైన ఏర్పాట్లు జరిగినవనే బలహీనత బయటపడడంతో పాటు, గత కొన్ని రోజుల పరిణామాల వల్ల "నామస్థ వర్గం" అనేది ఇప్పుడు చెందరపందరగా ఉన్నది బయట పడింది.

* * *

భారతదేశం చైనా దురాక్రమణను ఎదుర్కొంటున్న సమయంలో కాశ్మీర్ వివాదం సంగతి ఎత్తవద్దన్న సూచనను పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ ఆమోదిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇదంతా రష్యా, చైనాలపరిశీలనలోవుంది. కనుక నే చైనాజాతి, తెగ, భావపరిణామాలతో తిన వాదనను సమర్థించుకోలేదు. ఆ ప్రకారంమాస్తే ఆర్మీనియా, అజర్ బైజాన్, ఉజబెకిస్తాన్, కజఖ్ స్థాన్, తుర్కిమనిస్థాన్, తజఖిస్థాన్ వగైరా సోవియెట్ రాష్ట్రాలు ఎక్కడికి? రష్యా ఇంపీరియలిజం ఒకవాడు చైనానుంచి తీసుకున్నది కాదా? ఈ రోజు భారతి పరిహద్దును గురించి చైనా తెచ్చిన వాదనవంటిదే, మనయము వచ్చినప్పుడు రష్యా చైనా సరిహద్దును గురించి కూడా రాగలదని రష్యా గుర్తుంచుకోవడం మంచిది.

ఎల్. ఎస్. సామత్ (బొంబాయి)

ధరల పెరుగుదల నివారణ

ఆర్యా! బ్రిటిష్ కలోనియిస్టులు భారత భూభాగాన్ని పరిపాలించి నప్పుడు తను ఇష్టవచ్చినట్టు చిత్రపటాలను తిరగా, పోర్టు ప్రాంతాలు వచ్చారని, ఆ విధంగా చైనా-భారత్ సరిహద్దు వివాద సమస్య బ్రిటిష్ పాలకుల వారసత్వానికి సంబంధించినదిగా వుందని రష్యావారు వాదిస్తున్నారు. ఈ వాదన ప్రాంకారం చూస్తే, రష్యనులకూడా సోవియెట్ భూభాగంలోని చాలా ప్రాంతాలను కమ్యూనిస్టు చైనాకు ఇచ్చివేయవలసి వుంది. ఈ భాగాలను టార్టారులు 250 సంవత్సరాలపాటు పరిపాలించలేదా? ఆఫ్ఘానిస్థాన్ సమీపంలోని వాల్గాదరిమీద వున్న వారి రాజధాని సరియాసు చైనా రాజధాని పీకింగ్ నుంచి ఆరేళ్ళాలు వచ్చేది కాదా?

బ్రిటిష్‌వారి కుతంత్రాలవల్ల సరిహద్దుల్లో అల్లర్లు వచ్చినవని భావిస్తే మూడవ ఇవాన్, వాల్గవ ఇవాన్, రెండవ కాథరిన్, తిరిగి రష్యా చక్రవర్తులు చైనా-రష్యా పరిహద్దు తగ్గాలను కోరకులని సమయంవచ్చినప్పుడు చైనీయులు తెప్పగలరు. రష్యామీద మంగోల్ సార్వభౌమాధికారానికి స్వస్తి చెప్పినవాడు మూడవ ఇవాన్. వాల్గవ ఇవాన్ తన అధికారాన్ని విస్తరింపజేసి కజాన్‌ను, అస్ట్రఖాన్‌ను పట్టుకొని ఫసిఫిక్ మహాసముద్రంవరకు రష్యా విస్తరణకు అవకాశం కలిగించాడు. ఇదంతా రష్యా, చైనాలపరిశీలనలోవుంది. కనుక నే చైనాజాతి, తెగ, భావపరిణామాలతో తిన వాదనను సమర్థించుకోలేదు. ఆ ప్రకారంమాస్తే ఆర్మీనియా, అజర్ బైజాన్, ఉజబెకిస్థాన్, కజఖ్ స్థాన్, తుర్కిమనిస్థాన్, తజఖిస్థాన్ వగైరా సోవియెట్ రాష్ట్రాలు ఎక్కడికి? రష్యా ఇంపీరియలిజం ఒకవాడు చైనానుంచి తీసుకున్నది కాదా? ఈ రోజు భారతి పరిహద్దును గురించి చైనా తెచ్చిన వాదనవంటిదే, మనయము వచ్చినప్పుడు రష్యా చైనా సరిహద్దును గురించి కూడా రాగలదని గుర్తుంచుకోవడం మంచిది.

(మద్రాసు) టి. వి. ప్రసాద్.

సవ్యమైన ప్రాతిపదికపై భారత్-చైనా మంతనాలు

రష్యా ఉప ప్రధాని సూచన: విప్లవ వార్షికోత్సవంలో క్యూబాపై ప్రసక్తి

లండన్, నవంబరు 6: యుద్ధ విరమణ సరళమైన ప్రాతిపదికపై రౌండ్‌టేబుల్ మంతనాలు-ఇవే ఇవే చైనా-భారత్ సంఘర్షణను సరియైన పరిష్కార మార్గం అని సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ అలెక్సీకోసిగిన్ నేడు రష్యన్ విప్లవ వార్షికోత్సవంలో మాట్లాడుతూ అన్నారు.

చైనా, భారత్‌లకు ఈ సరిహద్దుల విషయంలో సంఘర్షణ ఏర్పడినందుకు రష్యా విచారాన్ని ఆయన ఈ సందర్భంలో వ్యక్తంచేశారు.

ఎంతత్వరగా మంతనాలు ప్రారంభమైతే, ప్రపంచశాంతికి అంతత్వరగా మంచి చేకూరుతుందని శ్రీ కోసిగిన్ అన్నారు.

ఈ రెండు రాజ్యాలమధ్య యుద్ధం వల్ల సామ్రాజ్యవాదులకు మాత్రమే లాభం కలుగుతుందని, భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యతిరేకులు ఈ పరిస్థితిని యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి ఉపయోగించుకుంటున్నారని, అందువల్ల రష్యా, చైనా, భారతదేశాలు ముఖ్య సరళమైన ప్రాతిపదికపై సంతి చర్చల ప్రారంభంకావడం ఇప్పుడు ముఖ్యమని ఆయన విశదంచేశారు.

చైనా భారతదేశాలమధ్య విరోధానికి కారణం ఏమీ ప్రదానంగా కన్పించదు. కాబట్టి, ఈ సమస్యలోచనలు జరగడానికి, అవి సఫలంకావడానికి అభ్యంతరం కన్పించదుఅని శ్రీ కోసిగిన్ భావిస్తున్నారు.

రష్యా విప్లవంయొక్క 45 వ వార్షికోత్సవం నేడు జరిగింది. కృశ్చేవ్, ఇంకా ఇతర సోవియట్ నాయకులు ఉత్సవ ప్రాంగణంలోకి రాగానే వారికి 6 వేలమంది జయజయధ్వానాలతో స్వాగతం ఇచ్చారు.

ఈ సందర్భంలో శ్రీ కోసిగిన్, చైనా భారత్ సంబంధాలను గురించే గాక, క్యూబా వ్యవహారాన్ని గురించి కూడా మాట్లాడారు. ఈ సమస్య విషయంలో అమెరికా రష్యాలు రెండూ కూడా సరళంగా వ్యవహరించాయని, ఇది హేతువిజయం అని అన్నారు. అమెరికా దిగ్బంధనాన్ని శ్రీ కెనెడీ ఎత్తివేస్తామన్నారు గనుక, రష్యా రాకెట్లను తొలగించడానికి అంగీకరించిందని ఆయన చెప్పారు.

జర్మనీతో శాంతిసంధి కుదరాలని, లేకపోతే జర్మన్ సైనికతత్వాన్ని అరికట్టడం అసాధ్యం అవుతుందని శ్రీ కోసిగిన్ ప్రకటించారు.

దలిత ప్రజానీకపు విప్లవాలకు రష్యావేసిన సహాయాన్ని ఉత్కర్షిస్తూ చైనా నియంత శ్రీ మావ్ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఒక సందేశాన్ని పంపారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ గూడా ఈ ఉత్సవాలకు ఒక సందేశాన్ని పంపిస్తూ, అందులో రష్యాను శాంతి కోసం పోరాటం సాగిస్తున్న దేశంగా అభివర్ణించారు.

హెన్రీ ★ ★ కార్ల్ ఆండర్సన్



క్యూబాతో గోలగా వుంటే బూట్లు అట్లా కట్టావేమిటి?

నేను కొంచెం చూపిస్తా ఎట్లాకట్టాలో! ఉడతా భక్తిగా!

చూశావా! నేర్చుకో! సురచిపోకు.

భద్రంగా దాచి చూసుకుంటూ వుండు! లాలాలా! లలలా!

పంచవర్షప్రణాళిక

మీనన్ కొత్త పదవి

శ్రీ కృష్ణ భాటియా

రాజకీయంగా శ్రీ కృష్ణమీనన్‌ది ఆసక్తికరమైన జీవితం. గతంలో ఆయన పెక్కుబహుళాలు ఎలాగో బయటపడడం శక్తిని చూపారు. దీనికు శనివారంలోకూడా గతంలో కంటె లోపమైన విమర్శలు జరిగివున్నటికి, ఆయన దాదాపు స్వల్పమైనదిగా చెప్పుకొనదగిన గాయంతో తప్పించుకోగలిగారు.

రక్షణమంత్రిగా ఆయన అధికారాన్ని తగ్గించడం అనేది ఆయనకు ఆయన మంత్రివర్గం నుంచి వైదొలగడానికి దారి తీస్తుందని భావించే వారికి కూడా, వీరకు తమ పూహ తప్పు అని రుజువవవచ్చు. శ్రీ మీనన్‌కు కలిగిన శిక్ష విధించాలన్న యోచనలోనే, చిన్న మోతాదులోకాక, అసలు మోతాదునే ప్రధాని ఇప్పుడు వాడి ఉంటేరు.

అంతేకాదు. దేశ రక్షణ నిధానాలను రూపొందించడంలో శ్రీ కృష్ణమీనన్ సలహాలనుంచి ఇకనుంచి పూర్తిగా ఉపసంహరించుకోడానికి వీలుపడదు. విదేశాంగశాఖలో అతిప్రమాదకరమైనదిగా భావించే అధికారంతో, ఐక్యరాజ్యసమితిలో భారత ప్రధానప్రతినిధిగా తనకుగల ప్రతిపత్తిలో శ్రీ మీనన్ విదేశాంగశాఖలో తన ప్రాధాన్యాన్ని చూపుతూ వచ్చారు. కనుకనే రక్షణశాఖలో చాలాభాగం ఇంకా ఆయన ఆధిపత్యాన ఉన్నదున, రక్షణశాఖమీద ఆయన నృత్యత్వ ప్రాబల్యం ఉండదని భావించడానికి వీలుపడదు.

శ్రీ మీనన్ ప్రత్యర్థులు రెండు అంశాల మీద ఆయన స్థైర్యమును తీవ్రం చేశారు. ఒకటి, చైనాలో పరాజయంతో తమకు తగిన దర్శన ఉందనిచూపి ప్రజాభిప్రాయాన్ని ఆయన వారగా గెలవకపోవడం. రెండు:—సరిహద్దు పోరాటం ద్వారా మనకు ఆయుధసామగ్రి లభించిందని ధృవపడడం. శ్రీ మీనన్ సరిగ్గా బాధ్యతను తగ్గించడంద్వారా ఇప్పుడు శ్రీ నెహ్రూ ఈ రెండు అంశాలలోను మొదటిదానిని అంగీకరించినట్లు, రెండవదానిని నిరాకరించినట్లు అయింది. పోరాటానికి సంబంధించిన వ్యవహారాలలో శ్రీ మీనన్‌కు సమానాంతర సంబంధం ఉండరాదుకాని, చేతానికి శీఘ్రమైన రక్షణ సామగ్రిలు ఉత్పత్తి కార్యకలాపాలను ఆయన కొనసాగించాలని ప్రధాని నిర్ణయించారు.

రక్షణశాఖలోతో శ్రీ మీనన్ నిరంతరం తగిన చొరవను, సామర్థ్యాన్ని చూపించారు. అంతేకాదు. బృహత్తరమైన పథకాలను మనస్సులో ఉంచుకున్నారు. అయితే వాటికి సంబంధించిన పూహలలో మునిగి, దేశానికి అత్యవసరమైన వస్తువుల సంగతి విస్మరించారు. రక్షణ ఉత్పత్తులలో దేనికి తొలి ప్రాధాన్యమివ్వాలనే విషయంలో కూడా శ్రీ మీనన్ యోచనలు తలక్రిందులుగా ఉండేవి. ఉదాహరణకు దేశానికి అత్యవసరంగా కావలసిన, కీలకమైన కొన్ని ఆటోమేటిక్ పరికరాలను ఉత్పత్తి చేయలేకపోయినా, ఎం. ఇ. జి. పరిమాణాల తయ్యారీని ఆయన ఆశించారు.

ఈ పరిస్థితులలో శ్రీ మీనన్ చుట్టూ తుపాను చెలరేగడానికి ఎక్కువకాలం పట్టలేదు. గతవారంలో బయలుదేరిన ఈ తుపాను గతంలో నిబ్బంధించిన తుపానుకంటె ఉధృతమైనదన్న సూచనలు అదినుంచి కానవచ్చాయి. రక్షణశాఖలో సైనికవర్గాలకు సంబంధించిన భాగం బాధ్యతనుంచి శ్రీ మీనన్‌ను తప్పిస్తూ శ్రీ నెహ్రూ చేసిన నిర్ణయం, త్వరలోనే జరుగనున్న పార్లమెంటు సమావేశం సందర్భంలో కాంగ్రెసుపార్టీలో రాదున్న తిరుగుబాటును నివారించడానికి ఉద్దేశించినదే మాట నుస్పష్టం. అంతమాత్రాన శ్రీ మీనన్‌కు వ్యతిరేకప్రచారాన్ని చేస్తున్న వారు తమ ప్రయత్నాలను విరమించినట్టుగా చెప్పుకొనడానికి వీలుపడదు. చివరకు శ్రీ మీనన్‌ను సమర్థించేవారు కూడా కత్తులు నూరడాన్ని ఆపలేదు. పార్లమెంటు సమావేశమైనప్పుడు వారి మధ్య సంఘర్షణలు కొంతవరకు సంభవనమని భావించవచ్చు.

ఇందులో మరొక విచిత్రం ఏమిటంటే, కేంద్ర మంత్రివర్గంలో "వామపక్షీయులకు" చెందినవారుగా ఉంటూ శ్రీ మీనన్‌కు అత్యంత సన్నిహితులను భావించబడే కొందరు సీనియర్ మంత్రులు కూడా, శ్రీ మీనన్‌ను బర్తరఫ్ చేయాలని ఈ వారంలో ఆరంభమైన అలబడిలో భాగస్వాములుగా ఉన్నారు. సరిహద్దుల్లో రక్షణకు అనుగ్రహ్యమైన ఏర్పాట్లు జరిగినవనే బలహీనత బయటపడడంతో పాటు, గత కొన్ని రోజుల పరిణామాల వల్ల "నామస్థ వర్గం" అనేది ఇప్పుడు చెందరపందరగా ఉన్నది బయట పడింది.

* * *

ఇక్కడ ఇంకొక విషయం చెప్పవలసి వుంది. ఇటీవల ప్రాంతాల నుంచి తన సైనికులు అతి ఉపసంహరించబడగా, తమ సైనికులు మరికొంతమంది, బయట కొన్ని ఆయుధాలతో సహా దేశం నుంచి బయలుదేరి వెళ్లారు. ఇలా మహారాష్ట్రదేశం రాజా ప్రాంతానికి బయలుదేరి వెళ్లడ మనేది, ఈవారంలో దేశమంతటా ప్రారంభించిన రిక్రూట్‌మెంటు సన్నాహ లక్ష్యాలకు విరుద్ధంగా ఉంది.

విదేశాలలో కూడా, భారతదేశం ఇంకా విచిత్రమైన, పరిపాలనా సంబంధమైన లోపాలను అనుభవిస్తూ ఉంది. గతంలో అనేక సందర్భాలలో, ఒకదేశంలో ఏదో తిరుగుబాటు వంటిది సంభవించినప్పుడు, ఆ దేశంలో భారత రాయబారి హోదాలు కాలికపోవడ మనేది సంభవించింది. గత నెలలో భారతదేశం ప్రమాదభరితమైన క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు కూడా, తన కష్టాలను సరైన దృష్టికోణంలో అర్థం చేసుకోవలసిన రెండు దేశాలలో (రష్యాలో, పాకిస్తాన్‌లో) తన ప్రతినిధులలో ఉన్నతస్థాయికి చెందిన వారు అక్కడ హోదాలు కాలేరని భారతదేశం కనుగొనగలిగింది. కరాచీ ప్రతినిధిగా నిర్ణయించిన శ్రీ జి. పార్థసారథి, మాస్కోకు ఎన్నికచేసిన శ్రీ టి. ఎన్. కౌల్ కొత్త బాధ్యతల స్వీకరణలకుగాను భారతదేశంనుంచి అప్పటికి బయలుదేరలేదు. ఇంకా చెప్పాలంటే, నేటి క్లిష్ట పరిస్థితులలో మాస్కోలోని భారత రాయబారి కార్యాలయం అధిపతిగా అంతకు రెండు వారాల ముందుగా మాస్కో చేరుకొన్న ఒక యువక ఆఫీసరు ఆధిపత్యాన ఉండిపోయింది.

అస్పష్టంగానే అయినప్పటికి, నేపాల్ ప్రాంతంలో భారత సైన్యాల పరిస్థితి, అసమర్థమైనదానికంటే కొన్ని రోజులు ముందుగానే మెరుగుపడగల సూచనలు కానవస్తున్నాయి. అంతమాత్రాన, మన సరిహద్దుల భద్రత సవ్యంగా ఉంచాలని, చైనా దురాక్రమణను పూర్తిగా నిరోధించగలిగిన స్థితి వచ్చిందని భావించరాదు. అయినప్పటికి భారత సైన్యాలకు ధోలా, థింజిమానే, కిబీటూలలో ఉన్నప్పటి దానికంటె మెరుగైన ఆసరా ఇప్పుడున్న స్థానాలలో ఉంది. వాస్తవానికి కొన్నిచోట్ల చైనీయులు తిష్ట వేసిఉన్న చోటినుంచి కదిలారంటే, భారత దళాలు నిర్దాక్షిణ్యంగా కురిపించే అగ్నిజ్వాలకు ఆహుతి

రక్షణశాఖకు కేటాయిస్తున్న రు 400 కోట్లు ఏమవుతోంది?

ఆచార్య కృపలానీ ప్రశ్న: మంత్రివర్గంలో కృష్ణమీనన్ ఉండరాదని సూచన

పాట్నా, నవంబరు 5: "మన జవానులు ఉన్నిగుడ్డలుగాని, ఆటోమాటిక్ ఆయుధాలుగాని లేకుండా చైనా దురాక్రమణదారులతో యుద్ధం చేయవలసివస్తోందంటే రక్షణశాఖకు ఏటా కేటాయిస్తున్న 400 కోట్ల రూపాయలు ఎక్కడికిపోయాయో తెలియకతమకు ఆశ్చర్యం కలుగుతోందని ఆచార్య జె. బి. కృపలానీ నేడు ఇక్కడ చెప్పారు.

ఏటా ప్రభుత్వ ఆదాయంలో సగం రక్షణశాఖకోసమే ఖర్చు అవుతోందనీ, ఈ డబ్బుఅంతా ఏమిఅయిందో తెలుసుకోవాలని ప్రజలు కోరుతున్నారనీ ఆయన అన్నారు.

శ్రీ కృపలానీ ఇక్కడి ఏర్పాటైన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

"ఆత్యంతశక్తివంతుడైన శత్రువును ఎదుర్కొంటున్నందు వల్ల ఈవాడు దేశం కిష్ట పరిస్థితిలో ఉన్నది. దేశరక్షణకోసం ఎవరికి చేతనైంది వారు అర్పించటం విద్యుక్త ధర్మం. యుద్ధరంగంలో పోరాడుతున్న మన జవానులకు కావలసిన అన్నీ సరఫరా చెయ్యాలి దేశంలో శాంతి భద్రతలు కాపాడాలి" అని వారు ఉద్బోధించారు.

మాజీ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడు ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

"శత్రువు నేడు మనపై దాడి చేస్తున్నాడు. ఈ సమయంలో మనం ఐకమత్యంతో ఉండాలి. ఈ సమయంలో మనం ఒకరినొకరు నిందించుకోకూడదు

రోజూ తోడిగే దుస్తులు

సన్‌లైట్ వల్ల

ఎంత తెలుపో

ఎంత కాంతియో

రోజూ తొడిగే దుస్తులు. ఎంతో కొత్తగాను, ఎంతో శుభ్రంగాను మరియు తెల్లగాను, కాంతిగాను వున్నవి... సన్‌లైట్‌తో వుతుకుట వల్లనే. మీ ఇంట్లో అన్నిటికీ వుతుకుటకు సన్‌లైట్ వాడండి.

సన్‌లైట్ మీకు మరుగుబిచ్చే శుద్ధమైన సబ్బు

6.33-X32 TL

దురాక్రమణదారుల గెంటి వేసేదాకా ప్రజల కృతనిశ్చయం

జాతీయ అభివృద్ధిమండలి ఉద్ఘాటన: రాష్ట్రాలయాత్త్వానికి సంపూర్ణ అర్పణ

న్యూఢిల్లీ, నవంబరు 5:

"చైనీయులు దురాక్రమణను తొలంగించేదాకు అవసరమైన కృషి, త్యాగాలు దేశ ప్రజలు చేయగలరని" జాతీయ అభివృద్ధి మండలి నేడు ఉద్ఘాటించింది.

ఈనాడు మన స్వాతంత్ర్యానికీ, సమగ్రతకీ, మన గణతంత్రానికీ ఏర్పడ్డ ప్రమాదాన్ని పరిశీలించుకోవటంకోసం మేం సమావేశమైనాం. మన లక్ష్యం న్యాయమైనదన్న నిశ్చయంతో మాలో ప్రతివారూ తమ శక్తియంతా మాతృదేశ రక్షణకు అర్పిస్తామని మండలి స్పష్టంచేసింది.

రెండురోజులపాటు జరిగిన జాతీయ అభివృద్ధి మండలి సమావేశం నేడు సమాప్తమైంది.

ఆక్రమణదారు ప్రాదేశిక సమగ్రతను కాపాడటంకోసం జరిగే ఏ హత్తర కృషికీ తమతమ రాష్ట్రాల మానవ, భౌతిక వస్తువులను యావత్తు ధారపోయగలమని" ముఖ్యమంత్రులు హామీ ఇచ్చారు. వీరంతా జాతీయ అభివృద్ధి మండలి సభ్యులు.

చైనీయుల దురాక్రమణ దృష్ట్యా తృతీయపంచవర్ష ప్రణాళికకు మౌలిక రూపం ఇచ్చేపంగతి మండలి పరిశీలించింది. అభివృద్ధి పథకాలు దేశరక్షణ కార్యక్రమాల అంతర్భాగం కాబట్టి, అవసరమైన మార్పులుచేసి ప్రణాళికను త్వరితగతిని అమలుపరచటం అగ్యింతి అవశ్యకమని భావించింది.

ఇందుకు కావలసిన సాధన సంపత్తిని హామీపు చేయటం ద్వారా మాత్రమే సమకూర్చుకో వచ్చునని, "హామీపు చేయాలంటే భవిష్యత్తు కోసం ప్రస్తుతం త్యాగాలు చేయకతప్పదనీ మండలి ఉద్ఘాటించింది.

నిత్యావసర వస్తువుల ధరలను నిలకడగా ఉంచడానికి ప్రణాళికా సంఘం చేసిన ప్రతిపాదనలను మండలి ఆమోదించింది. ఈ ప్రతిపాదనలను కేంద్ర మంత్రివర్గం ఇటీవలకే ఆమోదించింది. ఈ విషయమై రేపు అధికార ప్రకటన వెలువడవచ్చు.

"చైనీయుల దురాక్రమణ కేవలం మన భూభాగానికే పరిమితం అయిందికాదు. మన స్వాతంత్ర్యంమీద, ప్రజాస్వామిక విలువలమీద, అంతర్జాతీయ శాంతి, ప్రకటనలమీద మన జాతీయ తాత్విక విధానంమీద జరుగుతున్న దాడి అది. పర్వతాలు మీదుగా మాదిరి పొందిన అంతర్జాతీయ ప్రతిష్ఠ, ప్రపంచపు జాలిదీనుల ఘాతం కలిగింది. పాపభీతి ఎరుగ్కోలేనట్టి మన్న పంగతి ఈనాడు మనకు స్పష్టమైంది. ఈ పనులను ఎదుర్కొనవలసి రావటంగురించి ప్రజలకు సమగ్రమైన సమాచారం ఇవ్వటం అవసరం." అని మండలి ప్రకటించింది.

పంజాబులో ఇద్దరు కమ్యూనిస్టు అరెస్టు

శాసనసభలో వెల్లడి

చండీఘర్, నవంబరు 5:

పంజాబులో ఇద్దరు కమ్యూనిస్టు శాసనసభ్యులు అరెస్టు చేయబడినట్లు తాజాగా వచ్చిన వర్తమానాన్నిబట్టి తెలుస్తున్నదని సభాపతి శ్రీ ప్రభోధ్‌చంద్ర నేడు శాసనసభలో ప్రకటించారు.

ఆ అరెస్టయిన ఎం.ఎల్.ఎ. శ్రీ సుఖదేవ్‌సింగ్ త్రికిర్కా అనీ, అంతకన్నా వివరాలు తనకు తెలియవని ఆయన చెప్పారు.

ఇంతకుపూర్వం పంజాబు ప్రభుత్వం ఇద్దరు కమ్యూనిస్టులను అరెస్టు చేసింది. అరెస్టయినవారిని నేడు శాసనసభలో విరామం తీర్మానాన్ని కమ్యూనిస్టులు ప్రతిపాదించారు. సభాపతి దానిని త్రోసివేశారు.

మద్రాసు, నవంబరు 5:

మద్రాసు నిర్మాణగా నడిచే వస్త్రాలు, ఉత్పత్తి సమాన పర్యవసులు నేటి నుండి నిలుపుదలగా కేంద్ర కార్మిక శాఖ నిర్ణీతి విధించింది. వస్త్రాయి.

క్యూబాకు పోయే నౌకలతనిఖీ

నెలరోజులపాటు నిర్వహించడానికి రెడ్‌క్రాస్ ఆమోదం

ఐక్యరాజ్యసమితి, నవంబరు 5: క్యూబాకు పోయే నౌకలను అన్నింటిని ఒక నెలలోపులో తనిఖీ చేస్తూ పంపడానికి అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం ఆమోదించింది.

రష్యా నేడిన ఇటీ ప్రతిపాదనను క్యూబా ప్రధాని శ్రీ కాస్త్రో ఇంతకు ముందే అంగీకరించారు.

జనీవాలోని రెడ్‌క్రాస్ సంఘం ప్రధాన కార్యాలయాన్ని గూర్చిన వార్త అందగానే సమితి కార్యదర్శి శ్రీ థాంట్ సాధ్యమైనంత త్వరితగతిన క్యూబా ప్రతినిధులతో, ఇతర ఇతర దేశాల ప్రతినిధులతోను మంతనాలు ఆరంభించేశారు.

అయితే క్యూబాలోపున్న రష్యా గూఢచారుల విషయమై తమ వద్దనున్న అభ్యంతరాలను శ్రీ కాస్త్రో వినుటకుగాను లక్షణం ఏమీ ఇంతవరకు కనిపించటం కేవలం.

అమెరికా తాలూకు యు-2 విమానాన్ని ఒకదాన్ని తాము సోవియట్‌లో కూల్చివేశామని క్యూబా రేడియో చేసిన ప్రకటించింది. మనిషి వానికి పారాచ్యూట్ సహాయం లేకుండా గా పరిష్కారం కొనసాగిన్న భావం అమెరికాలో అధికమవుతున్నది. శ్రీ కెన్నెడీ అన్నమాటను పలువురు గమనించలేదన్న విశ్వాసమే ఇందుకు కారణంగా చెప్పబడుతున్నది.

రష్యా-భారత్ మైత్రి

శ్రీ దేవ్‌దత్ శ్రీ కాల్ అధికార పత్రాల సమర్పణ

మాస్కో, నవంబరు 5: రష్యాలో భారత రాయబారిగా నియమింపబడిన, శ్రీ టి. ఎన్. కౌల్ నేడు రష్యా అధ్యక్షులు, శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్‌కు తమ అధికార పత్రాలు సమర్పించారని ఢిల్లీ ప్రకటించింది.

శ్రీ కాల్ మాట్లాడుతూ భారత్, రష్యా సంబంధాల సహకారం భావిలో మరింత విస్తృతిగా కొనసాగుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

అమెరికాకు అందజేసింది.

క్యూబా సమస్యను గురించి తిరిగి భద్రతామండలి సమావేశం జరగవచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు. క్యూబాలో రష్యా రాకెట్ స్థావరాల స్థితి విషయం పరిష్కారం కొనసాగుతున్నదని భావం అమెరికాలో అధికమవుతున్నది. శ్రీ కెన్నెడీ అన్నమాటను పలువురు గమనించలేదన్న విశ్వాసమే ఇందుకు కారణంగా చెప్పబడుతున్నది.

అందరికీ నచ్చిన-అందరూ మెచ్చిన-అపూర్వ చిత్రం!
"ఇంతకాలంగా మేము ఎదురుచూస్తున్న చిత్రాన్ని -మేము ఆశించిన దానికన్నగొప్పదైన చిత్రాన్ని మీరు అందించారు. మంచి చిత్రం చూడాలన్నమా కోరిక, చూపాలన్నమీ ఆశయం, ఈ చిత్రంలో ఫలించాయి" అని ప్రేక్షకులందరూ అంటున్నారు. మీ అందరినీ ఆనందపరచగలిగిన చిత్రం అందించినందుకు మేము గర్విస్తున్నాము. మీ ఆదరణ, ప్రోత్సాహం-ఇవే మేము సర్వస్వం.

HAMALAKSHMI PRODUCTIONS

2 వవారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్

రక్తసంబంధం

దర్శకుడు వి.మధుసూదనరావు • నిర్మాతలు సుందర్‌లాల్ నహతా, యోండీ

ఈస్టిండియా రిలీజ్



అతి భద్రంగా తీసుకొని వెళ్లవలసిన వాటిని కూడా సదరన్ రోడ్‌వేస్ అత్యంత పదిలంగా రవాణా చేయగలదు



అంతర్జాతీయ శిశు సంరక్షణ సంస్థ సహాయార్థంగా దూరప్రాంత దేశాలనుంచి పంపుతున్న పాల పొడి పెట్టెలను ఆయా ప్రాంతాలకు రవాణా చేసే బాధ్యత సదరన్ రోడ్‌వేస్‌కు అప్పగించబడింది. అంటే సదరన్ రోడ్‌వేస్ రవాణా సర్వీసు ఎంతగా నమ్మకమైనదో స్పష్టమౌతున్నది. రవాణా సర్వీసులో విశేషానుభవము మాత్రమే గాక అది ఒక సంప్రదాయాన్ని కూడా నెలకొల్ప గలిగింది.

- ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బంది సరుకుల ఎగుమతి, దిగుమతులను నిర్వహిస్తుంది
- స్టేషన్‌నుంచి బయలుదేరే ముందు ప్రతి లారీకి భద్రతకోసం తాళాలు వేయబడగలవు
- ప్రతి లారీకి టాకోగ్రాఫ్ అమర్చబడి వున్నందున, ఎక్కువ తక్కువలు లేకుండా ఒకే ఒక క్రమమైన పద్ధతిలో అది నడవ బడేటట్టు చూడబడుతుంది
- నిర్ణీతమైన వేళలకు అచ్చితంగా లారీలు నడుపబడగలవు
- 348 స్టేషన్‌లలో గట్టి కప్పులుగల గిడ్డంగులు వున్నందున మీ సరుకులను బట్వాడా చేసే వరకు భద్రంగా వుంచడానికి సాధ్యమౌతుంది
- ప్రతి రోజూ మా లారీలు 50,000 కిలోమీటర్ల దూరంలో ప్రయాణం చేస్తున్నవి

మీ పార్టీలోను పనిపాటను తీసికొని వెళ్లినంత జాగ్రత్తగా రవాణా చేయగలము

రోడ్డుపై మీ సరుకును రవాణా చేయండి

TVS

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్

(టివియస్ సంస్థ)

మధురై

FDS:SR/3 TE

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad
Phone: Madras 22244 & 21747 Hyderabad 5703.